# హైదరాబాద్‌లో సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులు అందజేసిన ఎమ్మెల్యే



అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)- హైదరాబాద్‌లోని సెక్రటరియేట్‌లో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సిఎంఆర్ఎఫ్ దరఖాస్తులను సంబంధిత అధికారికి అందజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన పలువురు ముఖ్యమంత్రి సహాయ నిధికి 106 మంది స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు అందజేశారు. ఈ క్రమంలో గురువారం సంబంధత దరఖాస్తులను హైదరాబాద్‌లోని సిఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన అధికారికి జారె అందజేయడం జరిగింది.


నేటి దినపత్రిక సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...






శుక్రవారం 18, అక్టోబర్ 2024 8 పేజీలు





- అవస్థలు పడుతున్న సిబ్బంది, రోగులు
- బీటలు వారిన పీహెచ్‌సీ భవనం

# వైద్యాధికారినికి త్రుటిలో తప్పిన ప్రమాదం





చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)- పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. వీటి పరిష్కారానికి కృషి చేయాల్సిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీలు జాడ లేకుండా పోయాయి. దీంతో ఆసుపత్రి బాగోగులు పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. రోగుల ప్రాణాలు కాపాడాల్సిన ప్రభుత్వ ఆస్పత్రి ప్రమాదకరంగా మారింది. చంద్రుగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి శిథిలావస్థకు చేరింది. గోడలు, పైకప్పు పెచ్చులూడి కింద పడుతున్నాయి అలాగే వర్షాకాలంలో స్లాబ్ లో నుంచి నీరు ధారగా పడుతున్నాయి. దీంతో ఆసుపత్రిలో ఉన్న కరెంటు వైరింగ్ పూర్తిగా దెబ్బతింది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలీక అటు సిబ్బంది, ఇటు ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వైద్య సిబ్బంది కూడా ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతూ, తప్పని పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు.


2వ పేజీలో...




# సత్తుపల్లి జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి శ్రీకారం

- ఇండ్ల స్థలాలు కోసం సత్తుపల్లి జర్నలిస్టుల కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ ఏర్పాటు
- కో ఆపరేటివ్ సొసైటీ అధికారుల పర్యవేక్షణలో జనరల్ బాడి సమావేశం
- 23 మందితో ప్రారంభమైన హౌసింగ్ సొసైటీ
- భవిష్యత్తులో హౌసింగ్ సొసైటీ తో జర్నలిస్టుల ప్రయోజనాల పై సూచనలు సలహాలు
- పాల్గొన్న జర్నలిస్ట్స్ నాయకులు


8లో






## గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా

# ట్రైబల్ మ్యూజియం ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలం,దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్) : శ్రీ సీతారామచంద్రస్వామి కొలువైయున్న భద్రాచలానికి దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వస్తున్నందున దేవుని దర్శనం చేసుకొని గిరిజన ఆచార వ్యవహారాలు, సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సిద్ధం చేస్తున్న ట్రైబల్ మ్యూజియంను సందర్శించడానికి తగిన ప్రణాళికలు త్వరితగతిన ఏర్పాట్లు జరుగుతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప నారాయణరావుపేట గ్రామాలలో ట్రైబల్ కల్చర్‌కు సంబంధించిన నివాస గృహాలను, పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విదేశాల నుండి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ట్రైబల్ మ్యూజియం సందర్శించుకొని ట్రైబల్ కల్చర్‌కు సంబంధించిన గిరిజన గ్రామాలను సందర్శించి రాత్రి బస చేయడానికి వారికి ట్రైబల్‌కు సంబంధించిన ఏర్పాట్లు మాత్రమే కళ్ళకు కట్టినట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.


2లో





# పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్


4వ పేజీలో...




# మహనీయుల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

మహర్షీ శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అదనపు కలెక్టం


8లో

# వైద్యాధికారినికి త్రుటిలో తప్పిన ప్రమాదం




మొదటి పేజీ తరువాయి

ఈ ఆసుపత్రిని 2001 అప్పటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అప్పటి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, చేతులు మీదుగా ప్రారంభించారు. అప్పటినుంచి మండల ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తున్నారు. కొన్నేళ్లుగా ఆసుపత్రి భవనం మరమ్మతులు గురికావడంతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టినప్పటి కి ఫలితం లేకుండా పోయింది. ఆస్పత్రికి వచ్చే రోగులు సైతం ఆసుపత్రిని చూసి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రి గ్రామానికి దూరంగా ఉండటంతో చీకటిపడితే పాముల బెడద లేకపోలేదు. ఆసుపత్రి సిబ్బందికి కేటాయించిన క్వార్టర్స్ కూడా పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరాయి. దీనికి తోడు కిటికీలు, దర్వాజాలు, పూర్తిగా పాడై పోవడంతో పాములు, ఇతర కీటకాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. రెండు రోజుల క్రితం మండల వైద్యాధికారిని గదిలో స్లాబు పెచ్చులూడి కింద పడ్డాయి. ఆ సమయంలో వైద్యాధికారిని పేషెంట్లను విజిట్ చేస్తుండగా జరిగింది. దీంతో ఆమెకు త్రుటిలో ప్రమాదం తప్పింది. ప్రభుత్వాసుపత్రిని 30 పడకల ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు గత ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ప్రస్తుత ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, పలు సందర్భాల్లో తెలిపినా ఆచరణలో నోచుకోవడం లేదు. పూర్తిగా మారుమూల గిరిజన ప్రాంతం కావడంతో ఈ ప్రాంతంలో ఆదివాసి గిరిజనులు, ఎక్కువగా ఈ ఆసుపత్రిలోనే వైద్య చికిత్సలు పొందుతుంటారు. రోజుకు సుమారు 100 నుంచి 150 మంది వరకు ఓపి సేవలను అందిస్తున్నారు. ఆస్పత్రిలో కేవలం ఐదు బెడ్లు మాత్రమే ఉండటంతో ఆస్పత్రికి వచ్చే రోగులకు బెడ్లు సరిపోక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆరోగ్య శాఖ మంత్రి ప్రత్యేక చొరవ చూపించి. 30 పడగల ఆసుపత్రిగా మార్చి నూతన భవనాన్ని మంజూరు చేయాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

**రోగుల ప్రాణాలతో చెలగాటమాడొద్దు**

**బిజెపి మండల అధ్యక్షుడు భోగి కృష్ణయ్య**



మారుమూల ఆదివాసి గిరిజన ప్రాంతం కావడంతో ఎంతోమంది నిరుపేదలు ఈ ఆసుపత్రికి వైద్య చికిత్సల కోసం వస్తున్నారు. అలాంటి వైద్యశాల శిథిలవ్యవస్థకు చేరి స్లాబ్ పెచ్చులు ఊడి కింద పడుతున్నాయి. దీంతో రోగులు, వైద్య సిబ్బంది భయం భయంగా గడుపు తున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మించి రోగుల ప్రాణాలు కాపాడాలి

**పేదల ఆరోగ్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.**

**న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వరికూటి వెంకటరావు**



పేదల ఆరోగ్యం పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఈ గిరిజన ప్రాంతంలో ఎంతో మంది ఆదివాసి గిరిజనులు, గొత్తికోయలు ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. వారి ఆరోగ్యాన్ని పట్టించుకోవాల్సిన ప్రభుత్వం గాలికి వదిలేసింది. ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయి. ఇప్పటికైనా ప్రభుత్వం శిథిలా వ్యవస్థలో ఉన్న భవనాన్ని తొలగించి కొత్త భవనం ఏర్పాటు చేసి ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలి

**ఆసుపత్రిలోని సమస్యను ఎమ్మెల్యే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం డాక్టర్ కనకం తనూజా**



ఆస్పత్రిలో ఇటీవల స్లాబ్ పెచ్చులూడి కింద పడుతున్నాయి. స్లాబ్ కురవడంతో ఆసుపత్రిలో కరెంట్ వైరింగ్ కాలిపోయింది. ఆసుపత్రికి రోగుల తాకిడి ఎక్కువగా ఉండటంతో బెడ్లు కొరత ఏర్పడుతున్న మాట వాస్తవమే ఇదే విషయాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.

# గిరిజన సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా ట్రైబల్ మ్యూజియం ఏర్పాట్లు




మొదటి పేజీ తరువాయి

గ్రామంలోని ఇండ్లు పాతకాలంనాటి నిర్మాణము, ఇంటి పరిసరాలు ఇంటికి వేసే రంగులు అన్ని గిరిజన కల్చర్ కు సంబంధించినవే ఉపయోగించాలన్నారు. ఈ గ్రామాన్ని సందర్శించే టూరిస్టులకు గిరిజన సంప్రదాయ ప్రకారము ఆహ్వానించడం, రాత్రి బస చేసేటప్పుడు గిరిజన వంటకాలకు సంబంధించిన వంటలనే వారికి రుచి చూపించాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. టూరిస్టులు వెళ్లిపోయేటప్పుడు గిరిజన సాంప్రదాయ ప్రకారము ఎలా మర్యాద చేస్తారో ఆ విధంగా వారికి సాంప్రదాయానికి సంబంధించిన అంశాలు తెలియజేసి పంపించాలని, వారు పడుకోవడానికి కూర్చోవడానికి తప్పనిసరిగా వెదురుతో తయారుచేసిన మంచాలు కుర్చీలు మంచెలు ఉండాలని, వంటకాలలో దుంప కూరలకు సంబంధించినవి ఆకుకూరలకు సంబంధించినవి అలాగే రాగి, జొన్న జావా లాంటి ద్రవపదార్థాలు అందించాలని అన్నారు. పల్లెలలోని సాంప్రదాయాలు గిరిజనుల వేషధారణ పూర్తిస్థాయిలో పాతకాలపుదే ఉండాలని అన్నారు. ఈ గ్రామానికి సందర్శించడానికి వచ్చే యాత్రికులు ఇక్కడి కట్టడాలు, గిరిజన వంటకాలు ఆరగించి తిరిగి వెళ్ళేటప్పుడు సంతోషంగా వెళ్లే విధంగా అతిథి మర్యాదలు చేయాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ప్రస్తుతం ఈ రెండు గ్రామాలే కాక పాతకాలపు నిర్మాణం ఉన్న ఇండ్లను గుర్తించి టూరిస్ట్ స్పాట్గా తయారుచేసి యాత్రికులు రోజంతా ట్రైబల్ కల్చర్ గురించి తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆ దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గిరిజన వంటకాలకు సంబంధించిన రాగిజావ జొన్న జావా ఆరగించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఐదు మండలాల తాసిల్దార్ లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఐకెపి ఏపీఎంలు, దుమ్ముగూడెం ఆర్ఐ నరసింహారావు, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కొమరం భీం ఆశయాలకై పోరాడుదాం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)** – జల్ జంగిల్ జమీన్ కోసం పోరాడిన కొమరం భీమ్ ఆశయాలకై పోరాడాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంపిడి వెంకటేశ్వర్లు, గుండాల మాజీ ఎంపీపీ ముక్తి సత్యం పిలుపునిచ్చారు.గురువారం కొమరం భీమ్ 84 వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నైజాం దురాగతలకు వ్యతిరేకంగా కొమరం భీమ్ చిన్నప్పటి నుండే ఉద్యమం చేపట్టాడని జల్ జమీన్ జంగిల్ కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నిజం పాలకులపై పోరాడిన వ్యక్తి అని, ఆదివాసుల కొరకు ఎన్నో ఎదురుదెబ్బలు తింటూ తన జీవితాన్ని త్యాగం చేసిన వ్యక్తి అని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలను అడవిలో నుండి వెళ్లగొట్టడంకే కుట్ర పన్నుతున్నారని, ఈ కుట్రను తిప్పికొట్టడానికి ఆదివాసి సమాజం మేల్కొలవాలని హితవు పలికారు. నేటికీ దేశంలో ఆదివాసుల పట్ల చిన్నచూపు ఉందని పేర్కొన్నారు. పాలకులు, ప్రభుత్వాలు మారుతున్న గిరిజన పల్లెలు నేటికీ అభివృద్ధికి నోచుకోవడం లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈసం పాపారావు, ప్రజాపంద మాసు లైన్ నాయకులు ఈసం శంకర్, న్యూడెమోక్రసీ నాయకులు కోరం సీతారాములు,ఈసం కృష్ణ,తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి కోడెం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి పూనెం శ్రీనివాస్, మోకాళ్ళ కన్నయ్య, ఈసం సాంబయ్య, మండల అధ్యక్షులు గోవింద నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కుల గొంతుక కొమురం భీమ్

**కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ టి.ప్రభాకర్ రావు**



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివాసీల ఆరాధ్య దైవం కొమురం భీం 84వ వర్ధంతి కార్యక్రమాన్ని చరిత్ర శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ టి ప్రభాకర్ రావు హాజరైన కొమరం భీం చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ నిజాం రాజ్యంలో ఆదివాసీల ఆత్మ అభిమానం కోసం,ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి భవిష్యత్తు తరాలకు దారి చూపే క్రమంలో గోండు గిరిజన గూడెలను ఏకం చేసి నిజాం సైన్యం చేతిలో జరిగిన పోరాటంలో వీరమరణం పొందిన కొమరం భీమ్ ఆశయాలు నేటి ఆదివాసీల హక్కులకు గొంతుక మారాయని కొమరం భీమ్ త్యాగాన్ని వివరించారు. అనంతరం చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ జి శేఖర్ మాట్లాడుతూ హైదరాబాద్ రాజ్యంలో నిజాం అనుచరుల ఆగడాలను తట్టుకోలేక తాను నివసించే ప్రాంతాలను ఏకం చేసి ఆదివాసీల గూడాలలో మా గూడెంలో మా రాజ్యం అనే నినాదంతో జల్ జంగిల్ జమీన్ కోసం నిజాంతో తలపడి మరణించిన కొమరం భీం నేటికి ఆదివాసీలకు ఆరాధ్య దైవంగా నిలిచారని భీమ్ ఆశయాలను, సేవలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు జి శేఖర్ ,డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరావు ,డాక్టర్ వెంకటేశ్వరరావు, బిసరిత, ఎస్ఈశ్వర్, పి శ్రీకాంత్, టి యువకుమార్, పి లక్ష్మణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేటిపిఎస్ –5, 6 దశలలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు.



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచలో కేటిపిఎస్ 6 స్టేజి పరిపాలనా భవనం గ్రౌండ్ ఫ్లోర్లో చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి జయంతి జయంతి ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించటం జరిగినది.ఈ సందర్భంగా ప్రభాకర్ రావు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించటం జరిగినది. అనంతరం వారు మాట్లాడుతూ వాల్మీకి ఒక సామాన్య వ్యక్తి అని, కటోర దీక్ష, ఏకాగ్రతలతో సాధన చేస్తే ఒక మహర్షిగా ఎలా పరిణతి చెంద గలడో నిరూపించారన్నారు. ఆనాటి నుండి ఈ నాటి వరకు ఆదర్శప్రాయం, అనుసరణీయం ఐన శ్రీరాముని చరిత్రను రామాయణంగా ఒక గొప్ప కావ్యాన్ని రచించిన వ్యక్తి వాల్మీ కి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేటిపిఎస్–5, 6 దశల ఎస్ఈలు వి. వెంకటేశ్వర్లు, జి. వి. ధర్మారావు, పి.కృష్ణ, బి.మొక్షవీర్, డివై సిసిఏ పి.రామా రావు, ఎస్పిఎఫ్ ఆర్ఐ కిరణ్, ఫైర్ ఆఫీసర్ యడ్ల శ్రీనివాస్, వెల్ఫేర్ ఏడిఈ భాగం రాధా కృష్ణ, వివిధ సంఘాల, అసోసియేషన్ ల ప్రతినిధులు,కేటిపిఎస్–5,6 దశల కార్మికులు, ఇంజనీర్లు, అధికారులు, ఆర్టీసన్ లు పాల్గొన్నారు.

## ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ దోమల జగదీశ్వర ప్రసాద్ , ఎంపీడీవో కార్యాలయంలో మండల పంచాయతీరాజ్ అధికారి షేక్ సబ్బా, వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి సంస్కృత సాహిత్యంలో మొదటి కవిగా గౌరవించబడ్డారని, ఆయన గొప్ప ఋషి అని, ఇతిహాసమైన రామాయణాన్ని రచించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయాల సిబ్బంది మధుసూదన్ రావు, శ్రీనివాసరావు, స్టెల్లా, యూడిసి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో వైభవంగా చండీ హోమం..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రముఖ శైవాక్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని చండీ హోమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఊటుకూరి సత్యనారాయణ శర్మ, సాయి శర్మ అమ్మవారికి మూల మంత్రాలు పారాయణం చేస్తూ వివిధ రకాల హోమ ద్రవ్యాలు, ఆవు నెయ్యి, సమిధులను హోమగుండంలో సమర్పించారు. హోమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆర్యవైశ్య మండల నాయకులు దోసపాటి రాంబాబు– భాగ్యలక్ష్మి, దంపతులు హోమం గుండంలో సమిధులను సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో ప్రతి నెల పౌర్ణమి నాడు చండీ హోమం,మాస శివరాత్రి రోజు శివపార్వతుల కళ్యాణం, ప్రతి సోమవారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన భక్తులు 9959108107 ఫోన్ నెంబర్ను సంప్రదించి వారి వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

## సేవాలాల్ బంజారా సంఘం మండల అధ్యక్షుడిగా భానోత్ దేవిలాల్ నాయక్



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–సేవాలాల్ బంజారా సంఘం మండల అధ్యక్షుడిగా బానోత్ దేవిలాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శిగా బానోతు రమేష్ నాయక్ను ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు లావుడ్యా ప్రసాద్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం మండల పరిధిలోని తుంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన సేవాలాల్ బంజారా సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో చంద్రుగొండ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ బంజారా హక్కుల కోసం బంజారా సంఘం నాయకులు నిరంతరం పోరాటాల నిర్వహించాలన్నారు. కొత్తగా తండాలలో ఏర్పడిన గ్రామ పంచాయతీలకు అధిక మొత్తంలో నిధులు సమకూర్చి అభివృద్ధి పరచాలన్నారు. జీవో 33 చట్టబద్ధంగా నిర్వహించాలి. ఏజెన్సీ చట్టాలను ప్రభుత్వాలు పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సునావత్ రాంబాబు, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బొడా శ్రీనివాస్ నాయక్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు గుగులోతు శ్రీనివాస్ నాయక్, హరి నాయక్, గణేష్ నాయక్, తావుర్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# యువకులు చెడు వ్యసనాలకు బానిస కావద్దు





రాజీవ్ నగర్ తండా కార్డన్ సర్చ్ లో డిఎస్పి చంద్ర భాను

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దని ఇల్లందు డిఎస్పి చంద్రభాను అన్నారు. ఎస్పీ ఆదేశానుసారం రాజీవ్ నగర్ తండాలో నిర్వహించిన కార్డన్ సెర్చ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల గురించి వివరిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ కలిగి ఉండాలని, అదేవిధంగా వాహనానికి సంబంధించిన కాగితాలన్నీ దగ్గర పెట్టుకోవాలని సూచించారు. కొత్తచట్టాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, అపరిచిత వ్యక్తులు మీ ప్రాంతంలో సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. దొంగలించిన మోటార్ వాహనాలను అమ్మడానికి తీసుకువచ్చినట్లయితే సమాచారం ఇవ్వాలని, ఒకవేళ అలాంటి వాహనాలను కొనుగోలు చేసినట్లయితే కొత్త చట్టాల ప్రకారం శిక్షలు ఉంటాయని డిఎస్పి అన్నారు. మారక ద్రవ్యాలైన గంజాయి, గుట్కా పాన్ మసాలా లాంటివి ఎవరైనా విక్రయించినచో సమాచారం ఇవ్వాలని, అలాంటి మత్తు పదార్థాలను సేవించి బానిసలు కావద్దని సూచించారు. ఈ కార్డన్ సెర్చ్ కార్యక్రమంలో ఎలాంటి పత్రాలు, ఇన్సూరెన్స్ లైసెన్సులు లేని 24 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** రైతులు పండించిన అన్ని రకాల పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, ప్రైవేటు వ్యాపారస్తుల మోసాలను అరికట్టాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆ సంఘం ప్రతినిధి బృందం ఇల్లందు తాసిల్దార్ కార్యాలయ అధికారికి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఇల్లందు వ్యవసాయ శాఖ అధికారికి సైతం గ్రామీణ ప్రాంతాల్లో ప్రైవేటు వ్యాపారుల మోసాలను చిల్లర కొంటర్లను మూసివేయాలని తూకాలపై నిఘా పెంచాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బుర్ర వెంకన్న మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలు చేతికి వస్తున్న దశలో అతి తక్కువ ధర చెల్లించి రైతు పంటలను చిల్లర వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారని వెంటనే పాలకులు ఈ మోసాలను అరికట్టే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి క్వింటాలుకు రూ 15000 లు చెల్లించాలని, వరికులాగే క్వింటాలుకు రూ 500 ల బోనస్ ను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇల్లెందు మార్కెట్ యార్డును యుద్ధ ప్రాతిపదిక మీద వెంటనే ప్రారంభించాలని, సిసిఐ ద్వారా కొనుగోలు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గాంధీ, ఆర్ ఎస్ సి బోస్, నాయని రాజు, రాంబాబు, లక్ష్మయ్య, వద్ద వీరభద్రం, ఇర్పా లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోస్ట్ ఆఫీస్ ఆటోస్టాండ్ వద్ద మహా అన్నదానం





పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** విజయదశమి సందర్భంగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ ఆటో ఓనర్స్, డ్రైవర్స్ ఆధ్వర్యంలో అమ్మవారి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని మాట్లాడారు. దేవి నవరాత్రుల సందర్భంగా పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి ఘనంగా పూజలు నిర్వహించి నేడు సుమారు 2 వేల మందికి అన్నదానం ఏర్పాటు చేసిన నిర్వాహక కమిటీని అభినందించారు. ప్రజలకు అమ్మ దయ ఉండాలని, అందరికి అంతా మంచే జరగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, బొబ్బల వెంకట్ యాదవ్, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## మెయిన్ టీచర్‌గా ప్రమోషన్ పొందిన వారికి పూర్తి జీతం చెల్లించాలి - సిఐటియు



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మినీటీచర్ నుండి మెయిన్ అంగన్ టీచర్‌గా ప్రమోషన్ పొందిన అంగన్‌వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు టేకులపల్లిలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి ప్రాజెక్ట్ సిఐటియు నాయకులు అబ్దుల్ నబీ, కొండపల్లి శకుంతల మాట్లాడుతూ మినీ టీచర్ల నుంచి మెయిన్ టీచర్లుగా ప్రమోషన్ ఇచ్చినప్పటికీ ఒక నెల పూర్తి జీతం, ఒక నెల సగం జీవితం చెల్లిస్తూ వర్కర్లను తీవ్ర మనోవేదనకు ప్రభుత్వం గురి చేస్తుందన్నారు. గత ఐదు నెలలుగా సగం జీవితం చెల్లిస్తూ ప్రభుత్వం ప్రమోషన్ పొందిన టీచర్లను మోసగిస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కుల్ని సైతం ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకుండా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లను ప్రభుత్వం ఇబ్బందుల పాలుజేస్తుందని పేర్కొన్నారు. గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉంచిన సగం జీతాన్ని కూడా వెంటనే చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సమస్యను పరిష్కారం చేయాలని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన కురిసినట్లే ఉందని విమర్శించారు. ఇప్పటికైనా స్పందించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని టేకులపల్లి సిడిపిఓ మంగతారకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి




జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలో గ్రామపంచాయతీ స్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా తమ పరిధిలోకి వచ్చిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను రోజుకు కనీసం 10 దరఖాస్తులు పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వ భూమి,కోర్టు కేసులు, ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉందా? అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లాలోని అందరూ తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యుడైస్ నివేదికల్లో తప్పులు లేకుండా చూడాలి

## కాంప్లెక్స్ హెచ్ఎం పి హరిత



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)-** యుడైస్ నివేదికల్లో తప్పులు లేకుండా చూడాలని అశ్వారావుపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పి హరిత పేర్కొన్నారు. గురువారం కాంప్లెక్స్ పరిధిలోని అశ్వారావుపేట, పేట మాలపల్లి, బీసీ కాలనీ, ఎఎస్ఆర్ నగర్, నందమూరి నగర్ ప్రాథమిక పాఠశాలలను సి ఆర్ పి ప్రభాకరాచార్యులతో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ క్రమంలో డైస్ నివేదికలో పొందుపరిచిన అంశాలను వాస్తవ పరిస్థితులను సరిపోల్చి చూశారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు హరిత మాట్లాడుతూ యుడైస్‌లో నింపిన నివేదికల ఆధారంగానే పాఠశాలలకు కావలసిన అన్ని సౌకర్యాలు అందజేయబడతాయని, పాఠశాలల కనీస అవసరాల నిమిత్తం డైస్ నివేదికలలో ఎటువంటి తప్పులు దొర్లకుం డా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నమోదులో ఏమైనా తప్పులు దొర్లి ఉంటే వాటిని ఆన్‌లైన్ ద్వారాసరి చేసుకొని కొత్త నివేదికలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గ్రామ సభ లేకుండానే ఇందిరమ్మ ఇళ్ల కమిటీలా.?

## ఏజెన్సీలో పీసా కమిటీ ద్వారా ఇందిరమ్మ కమిటీలు వేయాలి

## ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం డిమాండ్




**అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-** ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా కమిటి ద్వారా మాత్రమే ఇందిరమ్మ కమిటీలు వేయాలని ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమిని శివశంకర్ ప్రసాద్, తాళ్ల దుర్గయ్యలు డిమాండ్ చేశారు. గురువారం ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు కోసం ప్రత్యేక కమిటీ వేసి గ్రామ గ్రామాన సభలు నిర్వహించి అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని అన్నారు. కాని ఏజెన్సీ పంచాయతీ ప్రాంతాల్లో ఎస్టీ నాయకపోడు ప్రజలకు అవకాశం ఇవ్వట్లేదు. అసలు జిఓ అంటే రాజకియనాయకులకు వర్తిస్తుందా లేక అధికారులకా? కాంగ్రెస్ పార్టీ వాళ్ళని పెట్టి వాళ్ల పార్టీ సభ్యులకు ఇళ్ళు రాసుకుంటున్నారు. కమిటీలన్నీ ఎమ్మెల్యేల పర్యవేక్షణలోనే పెడుతున్నారు. ఇక పంచాయతీలు ఎందుకు ,గ్రామాలు ఎందుకు ఇంకా జీ ఓ లు ఎందుకు అని అన్నారు. జీఓలో ఎస్టీ, ఎస్సీ, బిసి డ్వాక్రా సభ్యులను ఇద్దరి ని పెట్టాలని ఉంది అలాంటి నీయమాలు ఏమి పాటించకుండానే కమిటీలు ఏర్పాటు చేశారు. కొసమెరుపు ఏమిటంటే ఆ కమిటీలు పెట్టిన సంగతి సెక్రటరీకే తెలియదు అలా ఉంది ప్రజా పరిపాలన అని ఎద్దేవా చేశారు. సెక్రెటరీని గ్రామసభ పెట్టి కమిటీ ఎప్పుడు ఏర్పాటు చేస్తారని అడిగితే ఆల్రెడీ క్యాంప్ ఆఫీస్‌లో డిసైడ్ అయిందండి వాళ్ళు ఇచ్చిన లిస్టు ఫైనల్ అంటున్నారు. తక్షణమే ఇలాంటి ఆలోచనలు వెనకకు తీసుకొని అర్హులైన వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందజేసే వరకు ఆదివాసీ నాయకపోడు సేవా సంఘం తరపున పోరాడుతూనే ఉంటామని పేర్కొన్నారు.

# గర్భిణీలు వైద్యుల సలహాలు మేరకే ఔషధాలు వాడాలి

## వైద్యాధికారి కే ప్రియాంక



**అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)-** గర్భిణీలు వైద్యుల సలహాలు మేరకే ఔషధాలను వినియోగించాలని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కే ప్రియాంక సూచించారు. మండల పరిధిలోని ఎర్రగుంట పీహెచ్సీలో గురువారం వైద్యాధికారి ఆధ్వర్యంలో యాంటే నేటల్ కేర్ (ఎఎన్సి) క్లినిక్ ను నిర్వహించి, గర్భిణీలను పరీక్షించి ఔషధాలను అందజేశారు. అనంతరం గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యకరమైన శిశువు కొరకు అన్ని కలిసిన పౌష్టికాహారం తీసుకోవాలని, మొదటి ఆరు నెలలు నెలకు ఒకసారి, ఏడు- ఎనిమిది నెలల్లో నెలకొ రెండుసార్లు, 9వ నెలలో వారానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సలహాలు లేకుండా సొంతంగా ఔషధాల(మందులు) ను వాడవద్దన్నారు. గర్భిణీ స్త్రీలు ఎప్పుడు సంతోషంగా ఉండాలని అప్పుడే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటారన్నారు. వైద్యశాలలో గర్భిణీలకు అన్ని రకాల వైద్య సేవలు ఉన్నాయని, కాన్పులకు ప్రభుత్వ వైద్యశాలలకే రావాలని, అపోహలు నమ్మి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశలు, తదితరులు ఉన్నారు.

# మినీ అంగన్‌వాడీ టీచర్‌లకు పూర్తి వేతనం ఇవ్వాలి

## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

## సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ కార్యాలయంలో వినతి



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)-** అప్ గ్రేడ్ అయిన మినీ టీచర్స్ కు పూర్తి వేతనం ఇవ్వాలని, అంగన్‌వాడీ టీచర్స్ మరియు హెల్పర్ సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మినీ టీచర్స్ ని అప్ గ్రేడ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినప్పటికి పూర్తి వేతనం ఇవ్వకుండా పాత పద్ధతిలోనే మినీ టీచర్స్ కి ఇస్తున్నట్లుగానే వేతనాలు వేయటం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలకు గడుస్తున్నా అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు ఏవి పరిష్కరించబడలేదని కావున వీటి పరిష్కారానికై నేటి నుండి దశలవారీగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఎమ్మెల్యేల ఇల్ల వద్ద ధర్నా, కలెక్టరేట్‌ల వద్ద ధర్నా, కమీషనరేట్‌ల వద్ద ధర్నాలకు పిలిపిస్తున్నట్లు తెలిపారు. గ్రాట్యుటీ చట్ట ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, పెండింగ్ టిఎ డిఎ ఇవ్వాలని, సెంటర్స్ లో స్టేషనరీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రాజెక్ట్ కార్యాలయంలో శ్రీకాంత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు, యూనియన్ నాయకులు రాధ, కృష్ణవేణి, రాజేశ్వరి, లక్ష్మి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన కొట్టి వెంకటేశ్వర రావు




**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్‌ను బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర రావు తెలంగాణ భవన్ లో గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ క్రమంలో వెంకటేశ్వరరావు జిల్లాలో జరుగుతున్న రాజకీయ సమీకరణల గురించి, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలపై పార్టీ శ్రేణులతో చేస్తున్న ఆందోళనలను కేటీఆర్ కు వివరిం చారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ పార్టీ మారిన వాళ్ల గురించి ఆలోచిం చాల్సిన అవసరం లేదని, మునుపటికంటే ఉత్సాహంగా ప్రజల పక్షాన పనిచేయటానికి అవకాశం వచ్చిందని, పార్టీ కోసం కష్టపడ్డ వారిని పార్టీ గుర్తిస్తుందని తెలిపారు. ఆయనతో పాటు కొత్తగూడెం మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్ ఉన్నారు.

# ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని గ్రంథ పాలకురాలు జి మణి మృదుల అన్నారు. వాల్మీకి మహర్షి జయంతిని జిల్లా గ్రంధాలయ సంస్థ ఆవరణలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకిని అనీ, ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శుక్రవారం 18 అక్టోబర్ 2024

# చత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







ఇటీవల భాగ్యనగరంలో ఒక ఆలయం పై జరిగిన దాడిని కొందరు ఆకతాయి చర్యగా భావిస్తూ సదరు సంఘటనను ఆషమాషి గా తీసిపడేస్తున్నారని, ఇది కేవలం ఆలయం పై మాత్రమే కాదు మన విశ్వాసాల మీద జరిగిన దాడి వంటిదని భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు , మల్కాజిగిరి ఎంపీ. ఈటెలరాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరంలోని ఏడవ డివిజన్ పరిధిలో గల ఖానాపురం ప్రాంతంలో గురు వారం ఖానాపురం చత్రపతి శివాజీ సంకల్ప యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. ఇది క్షమించరాని నేరమని , ఏ మతం కూడా మరో మతం మీద దాడి చేయడానికి ఒప్పుకోదని , పోలీసులు నిందితులపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. భారతీయ సంస్కృతి , సాంప్రదాయానికి నిలువెత్తు రూపం వీర శివాజీ , ఆయన విగ్రహం ఇక్కడ ఏర్పాటు చేసుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. చత్రపతి శివాజీ వంటి వీర పురుషుడి గురించి భావితరాలకు ఒక సందేశం , ఒక స్పూర్తిగా ఈ విగ్రహం నిలుస్తుంది అన్నారు. అనేక మతాలకు భారతదేశం నిలయమని , ఇక్కడ అత్యధిక శాతం హిందువులు ఉన్నారని , కొంతమంది పిడికెడు మంది వ్యక్తులు ఈ దేశంలో అశాంతి రగిలించడానికి , విషపు బీజాలు నాటడానికి ప్రయత్నాలు చేస్తున్నారని , వీటిపై కూడా పోలీసులు దృష్టి సారించాలని సూచించారు. కొంతమంది నాయకులు , కొన్ని పార్టీలు ఆలయం పై దాడి లాంటి ఉన్మాద చర్యలకు వాసటగా నిలుస్తున్నారని, ప్రశాంత వాతావరణంకు మారుపేరుగా ఉన్న భాగ్యనగరంలో ఇలాంటి చర్యలు అశాంతి ప్రభలే ప్రమాదాన్ని కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర ఇలాంటి విషయాలపై సంపూర్ణ సమాచారముందని , తగిన సమయంలో తగిన విధంగా స్పందించడం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా ప్రముఖ డాక్టర్ శీలం పాపారావు , స్థానిక కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ , ఖానాపురం కు సంబంధించిన వివిధ పార్టీల నాయకులు , ఖానాపురంకు చెందిన వివిధ సంఘాల నాయకులు పార్టీలతీతంగా చత్రపతి శివాజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మిర్చి తోటలకు పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని మునిగేపల్లి గ్రామంలో మిర్చి తోటలను మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. గ్రామాల్లో మిర్చి తోటలను పంటనాణ్యత కోల్పోవడం, కొద్ది రోజుల క్రితం కురిసిన వర్షాల వల్ల మిర్చి తోటలకు సోకిన తెగుళ్లు, మచ్చలు, మిరపలో వేరు కుళ్ళు తెగులు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు తద్వార రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితిలో మిర్చి సాగు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువులు, పురుగు మందుల పిచికారీ తదితర అంశాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రైతులు రామ రాంబాబు కామినేని మాధవరావు ఆది తదితరులు పాల్గొన్నారు.

# వరి,పత్తి,మిర్చి, పంటలను పరిశీలించిన కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత...





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని చౌటపల్లి గ్రామంలో వరి, పత్తి మరియు మిర్చి తోటలను పంట నమోదు వెరిఫికేషన్‌లో భాగంగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి సరిత సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ రైతులందరూ ప్రత్తిలో గులాబీ రంగు పురుగును గమనించినట్లయితే సకాలంలో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులు సూడిదోమ ఉధృతంగా ఉన్నాయని వీటి నివారణకు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అంతేకాకుండా అక్కడక్కడ వరి కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులందరూ మండలంలో అందుబాటులో ఉన్న 12 ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాలేరు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి మానస మరియు రైతులు పాల్గొన్నారు.

# పి.డి.ఎస్ యు. అర్థ శతాబ్ది ఉత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

ఈనెల 21వ తారీకు ఖమ్మం మరియుఈనెల 24వ తారీఖు హైదరాబాదులో జరిగే పి డి ఎస్ యు అర్థ శతాబ్ది ఉత్సవ సభలను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం నాడు ప్రగశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మక్క పాలేరు కూసుమంచిలో పిడిఎస్యు పోస్టర్ రిలీజ్ చేసి మాట్లాడుతూ దిశ నిర్భయ ఫోక్సో ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన మహిళలపై అనేక దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం బిల్కిస్ భాను లాంటి వారిని రేప్ కేసులో ఉన్న ముద్దాయిలను బయటికి తీసుకువచ్చి సన్మానించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు మణిపూర్ లో మహిళలను వ్యవస్థలను చేసి వారిని చెప్పరాని విధంగా హింసించి రేప్ చేసి చంపిన వారిని శిక్షించలేదన్నారు 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో స్త్రీలకు రక్షణ లేదన్నారు అందుకనే పిడిఎస్యు పూర్వ విద్యార్థులు ప్రస్తుత విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే మతోన్మాదం నూతన విద్యా విధానం ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువత పెద్ద ఎత్తున పోరాడాలని అదేవిధంగా పిడిఎస్యు అర్థ శతాబ్ది ఉత్సవం ఈనెల 21న ఖమ్మంలో మరియు ఈనెల 24న హైదరాబాదులో జరిగే సభలను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి రేవతి బజ్జూరి కళావతి సత్యవతి నీలమ్మ మంగతాయి విజయ సక్కుబాయి పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న డి ఎలు పీఆర్సీలు ప్రకటించాలి..పారుపల్లి




**కొణిజర్ల సూర్య (మెజర్ న్యూస్)..**

పెండింగ్ లో ఉన్న 5డిఎ లు తోపాటు 30శాతం ఫిట్మెంట్ వెంటనే పీఆర్సీ విడుదల చేయాలని టీ ఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాకార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 11వ మండల మహా సభను మండలకేంద్రంలో గురువారం నిర్వహించారు.మండలాధ్యక్షులు వై.కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు,జిల్లా కార్యదర్శి ఎస్కె.రంజాన్ ,ఎం ఈఓ అబ్రహం మాట్లాడుతూ...317 జిఓ బాధిత ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.జాప్యం చేయకుండా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు రావాల్సిన బెనిఫిట్స్ లను,హెల్త్ కార్డులు అందించాలని కోరారు.ఈ సందర్భంగా యూటీఎఫ్ మండల కార్యదర్శి ఎం.ప్రసాద్ గత సమాచారంలోసంఘం చేసిన కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు.ఈ మహాసభలో జిల్లాఅధ్యక్షులు రవికుమార్, ఉపాధ్యక్షులు సుధాకర్,రాష్ట్ర నాయకులు దామోదర్,జిడీఎస్ వి రమణ,లాల్ సయ్యద్,కట్ట.జ్యోతి, జమలయ్య,నాగేశ్వరావు, చిలుకూరి. వీరస్వామి,శ్రీనివాసరావు,భార్గవి, జితెస్ సాహిల్,రామకృష్ణ ,నరసింహులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు పై ఆర్యవైశ్యుల ఫోకస్



**వైరా అక్టోబర్ 17:-( సూర్య టౌన్ న్యూస్)**

ఇటీవల జరిగిన ఆర్యవైశ్యుల మహాసభ ఎన్నికల్లో గెలుపొందిన ఆర్యవైశ్యుల మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్ సభ్యత నమోదు పై ఫోకస్ పెట్టారు.అందులో భాగంగా గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ఆర్యవైశ్యుల సభ్యత నమోదు కార్యక్రమాన్ని రాయల ప్రసాదరావు నివాసంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సభ్యునికి అన్ని విధాలుగా అండగా ఉంటామని,మండలంలో ఉన్న ప్రతి ఆర్యవైశ్యులు సభ్యత్వం కలిగి ఉండాలని కోరారు. అనంతరం టౌన్ రూరల్ పరిధిలో ఉన్న ప్రతి ఆర్యవైశ్య సభ్యునికి సభ్యత్వ అవకాశం కల్పిస్తామని,ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి కోళ్ల రాంబాబు,సముద్రాల మురళి తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమలు చేయడంలో విఫలం

## - హైడ్రాతో పేద ప్రజలు రోడ్డున పడ్డారు
## - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారంతో వ్యవహరిస్తున్నారు
## - విలేకరుల సమావేశంలో మల్కాజిగిరి ఎం.పి ఈటెల రాజేందర్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



కాంగ్రెస్స్ పార్టీ ఆరు గ్యారంటీ ల అమలు చేయడంలో విఫలం అయ్యిందని, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అహంకారం తో వ్యవహరిస్తున్నాడని బి.జే.పి జాతీయ నాయకులు మల్కాజిగిరి ఎం.పి ఈటెల రాజేందర్ ఫైర్ అయ్యారు. గురువారం ఖమ్మం నగరం లో ఛత్రపతి శివాజి విగ్రహం ఆవిష్కరణ కి వచ్చిన ఆయన బీజేపీ నాయకులు శీలం పాపారావు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం కొలువు తీరి 10 నెలల అవుతున్నా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదని విమర్శించారు.49 వేల కోట్ల పై గా రుణం కేంద్రం నుండి తీసుకుందని,ఈ 10 నెలల కాలంలో గత ప్రభుత్వం తీసుకున్న అప్పుకు ప్రభుత్వం తీర్చిన అప్పు ఎంత అని నిలదీశారు. ముఖ్యమంత్రి అనాలోచిత నిర్ణయాల వల్ల, ఆయన అహంకారం వల్ల హైదరాబాద్ లో హైడ్రా కారణంగా మూసీ ప్రక్షాళన కారణంగా ఎంతోమంది రోడ్డున పడ్డారన్నారు.రాష్ట్రంలో ఆదాయ మార్గాలు సన్నగిల్లి పోయాయని కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 66 హామీలు చేస్తా అని హామీ ఇచ్చి చేయలేదన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీ లలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లతో ప్రకటించారు,రైతాంగం మొత్తం ఆందోళన చెందుతున్నారు, గుండె పగిలి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీనే రెండు లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తామని ప్రకటించి రైతులను మోసం చేసిందన్నారు.కాంగ్రెస్ ఇచ్చిన ఒక్క హామినే నెరవేర్చని మీరు, అన్ని హామీలు నెరవేరుస్తానని ఎలా నమ్ముతారు.ఇంతవరకు రైతు బంధు లేదు, కౌలు రైతు ఊసు లేదనిరెండు లక్షల రూపాయల రుణ మాఫీ ఎప్పుడు చేస్తారో ఊసు లేదు అని విమర్శించారు.ప్రభుత్వం కొనుగోలు చేసేదే దొడ్డు వడ్లకు తప్పా, సన్న వడ్లకు కాదు రైతులు గ్రహించాలన్నారు.మీరు వంకర టింకర మాటలు పక్కకు పెట్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రాష్ట్ర ప్రజలకు న్యాయం చేయాలన్నారు.ఇటీవల వచ్చిన వరదలకు మేము కొన్ని డిమాండ్లు పెట్టాంవిపత్తు కాబట్టి పెద్ద ఎత్తున కోతకు గురైన భూములకు చదును చేసేందుకు 20 వేల నుండి లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశామని,ఖమ్మం నగరంలో 10 వేల పై చిలుకు ఇళ్ళు వరదలకు గురయ్యాయని,దొంగలు పడిన కొంత వస్తువులు వదిలి వెళ్తారు, కానీ వరద ఇంట్లోని ప్రతి వస్తువు తూడ్చుకుని పోయాయి, మీరు ఎం చేసారో చెప్పాలన్నారు.జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు ఖమ్మం జిల్లాలో నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.శాశ్వతంగా ఖమ్మం నగరానికి వరదలు రాకుండా మున్నేరు ఇరు వైపులా కరకట్టలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు అది ఎన్నడూ నెరవేరుస్తారో చెప్పాలి,పత్రికలకు మాత్రం రెండు రెండు పేపర్ల వందల కోట్ల రూపాయల ప్రకటనలు ఇస్తూ ప్రజాధనం వృథా చేస్తున్నారన్నారు.ప్రజా పాలన అంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు సేవ చేసే విధంగా పని చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, ఖమ్మం కాంటెస్టెడ్ పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, నంబూరి రామలింగేశ్వరావు, నున్న రవి కుమార్, రాష్ట్ర నాయకులు సన్నే ఉదయ్ ప్రతాప్,, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, శ్యామ్ రాథోడ్, రుద్ర ప్రదీప్, అల్లిక అంజయ్య, వీరు గౌడ్, ఉపేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# నివాళి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ అక్టోబర్ 17 :**

మండల పరిధి పేరువంచ గ్రామ పంచాయితీ పరిధిలో గల ఎన్ టి ఆర్ కాలానీ కి చెందిన పలువురు సెంటర్ కి వద్దామని వస్తూవున్న క్రమంలో 8 మంది బుదవారం కారు ప్రమాదంలో గాయాలు పాలు అయిన విషయం పాఠకులకు విదితమే ఆ 8 మందిలో ఇదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మంచాల చిన్న నరసయ్య మృతి చెందటం జరిగింది విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ పేరువంచ గ్రామపంచాయతీలో గల ఎన్టీఆర్ కాలానీకి చేరుకుని మంచాల నరసయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఈ ప్రమాదా నికి గల కారణాలను గ్రామస్తులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు అందులో భాగంగా నరసయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు మిగిలిన క్షతగాత్రులను వైద్యశాలకు వెళ్లి పరామర్శించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన సీఎంఆర్ ఎఫ్ లబ్దిదా రులకు ఖమ్మం లోని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చెక్కులను గురువారం అందించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన ఎం. చిట్టిబాబు, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మల్లయ్య, రామాపురం గ్రామానికి చెందిన జి. లక్ష్మి, చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన విమలమ్మ లకు ఈ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, యోహాను, సతీష్ ఉన్నారు.

# కేటీఆర్‌కు మతి భ్రమించింది

## -ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించం
## -ప్రజా శ్రేయస్సే ప్రథమ కర్తవ్యం
## -కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు మానుకోవాలి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**



కేటీఆర్ మానసిక పరిస్థితి సరిగలేదని,ఆయన అధికార అహంకారం డ్రగ్స్ నుండి బయటపడటానికి ఇబ్బంది పడుతున్నాడని డ్రగ్స్ ఉపయోగం కోసమే కేటీఆర్ అమెరికా పర్యటన అని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు ధ్వజమెత్తారు గురువారం కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూనాడు మా పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మిమ్మలని వైట్ చాలెంజ్ కి సవాల్ చేస్తే ఎందుకు రాలేదు?గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు మా ప్రభుత్వం బుడిబుడి అడుగులేస్తోంది,ఇప్పుడే బారసాల అయింది అని చెప్పిన మీరు10నెలల కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శలు చేసే కేటీఆర్ పదేళ్ల మీపాలన తాలూకు ఆర్థిక విధ్వంసం నుండి రాష్ట్రాన్ని బయటవేయడానికి ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని,కాంగ్రెస్ వచ్చాకనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే మీకు కనిపించడం లేదా?మహిళలకి ఉచిత బస్సు,గ్యాస్ సిలెండర్,పేదల ఇండ్లకు ఉచిత విద్యుత్ కనిపించడం లేదా?అనేక ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుంది మీకాలం లో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు కానీ మొన్ననే 11 వేల ఉపాధ్యాయ నియామకాలు చేపట్టడం జరిగింది,కేసుల గురించి కొంత మంది నాయకులు మాట్లాడుతున్నారు మీ ప్రభుత్వంలో బయటకు రావడానికి ప్రజలు భయపడ్డారు మీరు అనేక మంది మీద అక్రమ కేసులు పెట్టిన చరిత్ర మీది,మా ప్రజా ప్రభుత్వం వచ్చినాక ఒక్క అక్రమ కేస్ కూడా నమోదు కాలేదాని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర రావు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కేవలం పది నెలలు ఈ కాలంలోనే ప్రజలకు కావాల్సిన అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరుగుతున్నదని,గత ప్రభుత్వం చేసిన అప్పుల క్రింద 56 వేల కోట్లు అప్పు తీర్చడమే కాకుండా సమాంతరంగా సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు.కెసిఆర్ బయటకు రాడు కేటీఆర్,హరీష్ లు ప్రభుత్వం మీద పసలేని విమర్శలు చేస్తున్నారు.గత బి ఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు ఢిల్లీలో మోడీ కాళ్ళకి మొక్కి ఎఫ్ ఆర్ బి ఎం పరిధి దాటి ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేసిన వీరు నేడు ప్రజా రంజకంగా సాకుతున్న పాలన మీద విమర్శలు చేయడం విడ్డూరంగా ఉన్నదని,గత ప్రభుత్వం మేము ఖమ్మం లో ఒ బంక్ ముందు పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలను నిరసనగా ధర్నా చేస్తే నాటి సీఎల్పీనేత భట్టి విక్రమార్క మీద,నా మీద,జిల్లా అధ్యక్షుల మీద కేసులు పెట్టిన మీరు కేసులు గురుంచి చెపుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది.ఈ ప్రజా ప్రభుత్వంలో ఎవరి మీద అక్రమ కేసులు నమోదు కాలేదు.ఇక నైనా కేటీఆర్,కెసిఆర్,హరీష్ లు బుద్ధి మార్చుకొని ప్రభుత్వానికి సహాయంగా ఉంటూ నిర్మాణాత్మక సలహాలు సూచనలు ఇవ్వాలి అని హితవు పలికారు.మరో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే దేశంలో మరే ప్రభుత్వం ఇవ్వని విధంగా నెలల రోజుల్లోనే రైతులకు 18 వేల కోట్ల రుణ మాఫీ చేసింది ..మరో 13 వేల కోట్లు రైతు రుణ మాజీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని,కొన్ని కారణాల వలన రుణ మాఫీ ఆలస్యం అవుతుంది కానీ ప్రభుత్వం రుణమాఫీ విషయంలో చిత్తశుద్ధిగా ఉన్నది 18 వేల కోట్లు చేసాం మరో 13వేల కోట్లు చేస్తాం అని స్పష్టంగా చెపుతుంది.గతంలో వరదలు వచ్చినప్పుడు గత ప్రభుత్వం ప్రకటనలకు మాత్రమే వరద సహాయం ప్రకటించేది..కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 16500 వేసింది వీరిలో కూడా కొన్ని టెక్నికల్ ప్రోబ్లం వలన ఆగినవి ఇవి కూడా త్వరలో వేస్తాం అని చెపుతున్నామని అన్నారు.

నల్లమల్ల వేంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతుల కోసం రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదన్నారు.ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేసింది త్వరలోనే పూర్తిస్థాయిలో అందరికీ రుణమాఫీ అందుతుందని అన్నారు.గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగానే రైతు భరోసా లేట్ అయ్యింది..త్వరలోనే పెంచి రైతు భరోసా ప్రభుత్వం వేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మైనారిటీ ఎస్సీ సెల్ అద్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్, నగర కాంగ్రెస్ నాయకులు సత్యాల వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 18 అక్టోబర్ 2024

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుక



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** గురువారం నాడు మండల పరిధిలోని 15వ పటాలము బి.గంగారం నందు వాల్మీకి జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బెటాలియన్ కమాండెంట్ పి.జె.పి.సి చటర్జీ వాల్మీకి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ వాల్మీకి ఆదికవిగా, ప్రపంచ ప్రసిద్ధి గాంచినా మహాకవిగా, రామాయణ మహా కావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి ఇలాంటి గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం భావి భారత ప్రజలకు మరియు భవిష్యత్ తరాల వారికి వాల్మీకి యొక్క గొప్పదనాన్ని వివరించడం కోసం జయంతి ఉత్సవాని జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ కమాండెంట్ యస్. డి రంగారెడ్డి ,ఆఫీసర్స్, కానిస్టేబుల్ ఆఫీసర్స్ , మినిస్టీరియల్ స్టాఫ్, మెడికల్, ఔట్సోర్సింగ్ సిబ్బంది, హెూం గార్డ్స్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# కారేపల్లి(సింగరేణి) గ్రామ రైల్వే స్టేషన్ సమస్యలపై ఎంపీ ఈటెలకు వినతి...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్17)మండల కేంద్రంలోని గ్రామ రైల్వే స్టేషన్ సమస్యలపై బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్‌కు రైల్వే స్టేషన్ కన్సల్టేటీవ్ సభ్యులు తురక నారాయణ వినతపత్రం అందజేశారు. ఖమ్మం జిల్లా ఏజన్సీలో అధిక ఆదాయం వస్తున్న కారేపల్లి రైల్వే స్టేషన్‌లో గతంలో అనేర రైలు ఆగేవని వాటిని పునరుద్ధించాలని,రైల్వే బుకింగ్ కౌంటర్‌ను ఏర్పాటు చేయాలని, డొర్నకల్ భద్రాచలం రోడ్ మార్గంలో రద్దు చేసిన రైళ్లు అన్నింటిని పునరుద్ధించి కారేపల్లి జంక్షన్‌లో హాల్టింగ్ ఇవ్వాలని వినతి లో కోరారు. దీనిపై స్పందించిన ఎంపీ ఈటెల కారేపల్లి రైల్వే సమస్యలను కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకవెళ్తానని హామీ ఇచ్చినట్లు తురక నారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు గొడుగు శ్రీను, జంగ వెంకటేశ్వర్లు,తాళ్లూరి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# హుండీ డబ్బులు లెక్కిస్తున్న సిబ్బంది

## -కోటమైసమ్మ జాతర హుండీ ఆదాయం లెక్కింపు...





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 17)మండల పరిధిలోని ఉసిరికాయలపల్లిలో గత వారం రోజుల పాటు జారుతున్న కోటమైసమ్మ తల్లి జాతరకు సంబంధించిన హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ ఆద్వర్యంలో గురువారం ఉదయం 11 గం లెక్కించిటం మొదలెట్టింది.. తల్లి హుండీల ఆదాయం ద్వారా రూ.7,03,006లు వచ్చినట్లు దేవాలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు తెలిపారు.గత ఏడాది కంటి ఈసంవత్సరం రూ.7వేలు ఎక్కువగా వచ్చినట్లు పేర్కొన్నారు.అమ్మ జాతర విజయవంతంగా జరిగేందుకు కృషి చేసిన పోలీస్ శాఖకు, ఆ తల్లి కోట మైసమ్మను జాతరలో దర్శించుకున్న, భక్తులకు,నేను, నాతోటి స్థానిక ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది కొండకింది వేణుగోపాలాచార్యులు, అనిల్కుమార్, పగడాల మోహనకృష్ణ, పర్సా సాయి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ల అభివృద్ధికి 19.70 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరు

## -యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ చుట్టూ డొంక రోడ్లను డబుల్ రోడ్డు గా మార్చుట

## -డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కు కృతజ్ఞతలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** మధిర నియోజకవర్గాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క చేస్తున్న కృషిలో భాగంగా అభివృద్యే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రజాప్రభుత్వం మరో ముందడుగు వేసింది. మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఉత్త మ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అహర్ని శలు భట్టి విక్రమార్క చేస్తున్న కృషి చేస్తున్న సంగతి విధితమే. మండల పరిధిలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో నూతన నిర్మాణం చేపట్టబోయే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ చుట్టూ రహదారి సౌకర్యం కోసం పలు గ్రామాల డొంక రోడ్లను బీటీ రోడ్ల అభివృద్ధికి రూ.19.70 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయిస్తూ గురువారం జీవో జారీ చేశారు. బోనకల్ మండలంలోని గార్లపాడు నుండి రామాపురం, పాతర్లపాడు నుండి గోవిందాపురం ఎల్ పంచాయతీ రోడ్డు నుండి బోనకల్ బ్రాంచ్ కెనాల్ వరకు 3 కి.మీ లకు రూ. 6.70 కోట్లు, గోవిందాపురం ఎల్ గ్రామం నుండి పాతర్లపాడు వరకు అక్కడి నుండి బోనకల్ బ్రాంచ్ కెనాల్ వరకు 2.20 కి. మీ లకు రూ.4.60 కోట్లు, గోవిందాపురం ఎల్ గ్రామం నుండి ఇంటర్నేషనల్ స్కూల్, తూటికుంట్ల రోడ్డు వరకు 1కిమీ కు రూ. 2.60 కోట్లు, గోవిందాపురం ఎల్ నుండి వల్లాపురం వరకు 3.50 కిమీ రూ.3.40 కోట్లు, గోవిందాపురం ఎల్ పాతర్లపాడు రోడ్డు నుండి ఇంటర్నేషనల్ స్కూల్ వరకు 1 కిమీ కు రూ.2.30 కోట్లు, చింతకాని మండలంలోని నాగులవంచ, తిర్లాపురం ఆర్ అండ్ బి రోడ్డు నుండి చింతకాని వయా తుమ్మలమ్మ చెరువు వరకు 5 కిమీ కు రూ.5.40 కోట్లు మంజూరు చేయడం జరిగింది. బోనకల్ మండలంలో పలు గ్రామాల బీటీ రోడ్ల అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక నిధులు కేటాయించడం పట్ల టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులుగాలి దుర్గారావు, కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యులు మోదుగు సుధీర్ బాబు, కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి వెంకటేశ్వర్లు, పాసంగులపాటి కోటేశ్వరరావు, బోనకల్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరీదు శ్రీనివాసరావు లు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రెస్ మీట్‌లో చెప్తున్న ఆలయ నిర్మాణ ధర్మకర్త..

## -సింగరేణి పెద్దమ్మతల్లి అందరి తల్లి.., -అన్య మతాలకు అతీతంగా పూజలు జరగాలి.. పెద్దమ్మతల్లి అన్ని కులాలకు దేవత.. ఏ ఒక్క కులానికి చెందింది కాదు..

## -ఇప్పటికైనా సింగరేణి గ్రామ ప్రజలందరూ ఒక తాటిపై కొచ్చి ఆ తల్లిని మనం కొల్చుకోవాల్సిన అవసరం ఉంది.. ఇది జగం ఎరిగిన సత్యం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్17) సింగరేణి గ్రామంలో గల పెద్దమ్మ దేవాలయంలో కులమతాలకతీతంగా పూజలు జరగాలని ఆలయ పునర్నిర్మాణ కర్త మండిపూడి శ్రీనివాస్ రావు అన్నారు.సింగరేణిలోని ఆయన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పెద్దమ్మ తల్లి దేవాలయం అందరిదని..కొందరిది కాదని స్పష్టం చేశారు.గుడిలో వస్తువులన్నీ ఎత్తుకు వెళ్లాలని కొంతమంది కావాలని నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేవాలయానికి సంబంధించిన అన్ని వస్తువులు నా వద్దనే భద్రంగా ఉన్నాయన్నారు.గ్రామస్తులు దేవాలయ కమిటీ సభ్యుల సహకారంతో పునర్ నిర్మించిన పెద్దమ్మ దేవాలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాజకీయాలు కులాలతో గుడి పెట్టడం సరికాదన్నారు.ఈ సమావేశంలో ఎలగందుల మధు, ఓరుగంటి రాజు,పిల్లి వెంకటేశ్వర్లు, చిరునోముల రామారావు,రావూరి నాగేశ్వరరావు,కంచి పవన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మధిర ఫారెస్ట్ కార్యాలయంలో దొంగల హల్చల్

## -ఎలాంటి ఆస్తి నష్టం జరగలేదన్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి






**మధిర, సూర్య మేజర్ న్యూస్:** ప్రభుత్వ కార్యాలయం దొంగలు పడ్డారు. కానీ ఈ సంఘటనలో ఎలాంటి నష్టం జరగలేదు. పట్టణానికి దూరంగా జనసం చారం లేని మధిర పట్టణంలో ఫారెస్ట్ కార్యాలయంలో బుధ వారం రాత్రి కొందరు గుర్తు తెలియని వ్యక్తులు దోపిడీకి పాల్ప డ్డారు. వివరాలలోకెళితే ఖమ్మం జిల్లా మధిర మండలం మధిర పట్టణంలో పట్టణానికి దూరంగా జనసంచారం లేని ప్రాంతంలో ఫారెస్ట్ కార్యాలయం ఉంది. రోజు లాగానే సిబ్బంది బుధవారం ఆఫీసుకు తాళాలు వేసి వెళ్లారు. తిరిగి గురువారం ఆఫీసుకు వచ్చి చూడగా ఆఫీస్ తలుపులు తెరిచి ఉండటం గమనించి సిబ్బంది లోనికి వెళ్లి చూడగా ఆఫీస్ ఫైళ్ళ బీరువా తెరిచి ఉండటం గమనించారు. కానీ ఎలాంటి ఫైలు గాని ఎలాంటి ఆస్తి నష్టం కానీ తిరగలేదు. ఆఫీస్ కావడంతో ఆఫీసు నందు ఎలాంటి ధనము లేకపోవడం వల్ల వచ్చిన దుండగులు ఏ వస్తువులు డబ్బులు గానీ దొంగి లించలేకపోయారు. ఊరికి దూరంగా ఉన్న ఫారెస్ట్ ఆఫీసు చూడడానికి ఇల్లులా తలపించడంతో దుండగులు ఇల్లు అనుకొని భ్రమించి లోనికి ప్రవేశించగా వారికి ఏమి విలువైన వస్తువులు దొరకపోవడంతో వెనుదిరిగినట్లు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానిక టౌన్ పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో మధిర ఎస్బిఐ బ్యాంకు, ఫారెస్ట్ దొంగ తనాలు జరుగు తుండగా స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# సత్తుపల్లి జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి శ్రీకారం



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:** సత్తుపల్లి లోని చెర్రిస్ ఫంక్షన్ హాల్ లో సత్తుపల్లి జర్నలిస్ట్స్ మ్యుచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సత్తుపల్లి జనరల్ బాడి సమావేశం జరిగింది. ఖమ్మం జిల్లా లోని సత్తుపల్లి జర్నలిస్ట్స్ ఇండ్ల స్థలాలు కోసం ఈ సహకార సంఘం కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ కి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడంతో జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ అధికారి ఆదేశాల మేరకు గురువారం రోజు సత్తుపల్లి లో దరఖాస్తు చేసుకున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సభ్యుల తో జిల్లా కో ఆపరేటివ్ సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దరఖాస్తుల పరిశీలనతో పాటు సభ్యులందరి వివరాలను స్వయంగా పరిశీలించి జనరల్ బాడి సమావేశం ఏర్పాటు చేసి ఆడహక్ కమిటీ వేసి తీర్మానం చెయ్యడం జరిగింది. అనంతరం అధికారులు మాట్లాడుతూ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ తో కలిగే ప్రయోజనాలు, విది విధానాలను సభ్యులందరికీ వివరించడం జరిగింది. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జె ఐ జే యు నాయకులు ఎస్.కె ఖాదర్ బాబా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐజేయు జర్నలిస్టు సంఘాన్ని గుర్తించి ప్రెస్ అకాడమి చైర్మన్ గా శ్రీనివాస్ రెడ్డి ని నియమించిందని గుర్తు చేశారు. అలాంటి బలమైన యూనియన్ బాధ్యులైన సీనియర్ జర్నలిస్టు నాయకులు బి.వి రామారావు సత్తుపల్లి జర్నలిస్ట్స్ మ్యుచువల్ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌజ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ కు చీఫ్ ప్రమోటర్, అధ్యక్షుడు గా ఎన్నిక కావడం సంతోషమన్నారు. భవిష్యత్తులో సత్తుపల్లి లో అర్హులైన ప్రతి జర్నలిస్టు కు ఇండ్లు ఇండ్ల స్థలాల సాధన కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ దోహదపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ కి నూతన అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైన బి.వి రామారావు మాట్లాడుతూ .సత్తుపల్లి ప్రాంతంలో పని చేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టు కు హౌసింగ్ సొసైటీ ఒక వేదికగా ఉంటుందని, ఈ సొసైటీ లో అర్హులైన ప్రతి జర్నలిస్టు సభ్యుడు గా చేరవచ్చని, ఎలాంటి విభేదాలు లేవని ఆయన సూచించారు. అందరూ సమానమేనని, ప్రస్తుతం 23 మందితో సొసైటీ ఏర్పాటు జరిగినప్పటికీ కమిటీ తీర్మానం మేరకు అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు సభ్యత్వం కలిపిస్తూ సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ జనరల్ బాడి లో నూతన కమిటీ కి ఉపాధ్యక్షుడు గా కలవకొలను సతీష్, కార్యదర్శి గా కందుల గురవయ్య, కోశాధికారి గా ఎం ఏ రఫీక్, డైరెక్టర్లు గా బి రామకృష్ణ, బట్ట శ్రీనివాస్,నిమ్మగడ్డ శ్రీకాంత్, ఎస్.కె మున్నీర్, ఎంఏ మెహరాజ్, ఇనపనూరి శ్రీను లను ఎన్నుకున్నట్లు అధికారులు ధృవీకరించారు. ఈ కార్యక్రమంలో విలేఖర్లు పురేటి శ్రీనివాస్ , అర్ కే రామకృష్ణ ,రావు రాంబాబు , క్రాంతి కుమార్ , అశోక్, అశోక్ రాజా , గద్దల సుబ్బారావు, శ్రీనివాస్ తదితర విలేకరులు పాల్గొన్నారు.



**ఎస్ కే ఖాదర్ బాబా . టియుడబ్ల్యుఐజేయు రాష్ట్ర నాయకులు**



**సత్తుపల్లి ప్రెస్ క్లబ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బి.వి.రామారావు**

# మహనీయుల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి





**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్ -17:** ప్రతి సందర్భంలో భవిష్యత్తు తరాలకు మహనీయుల జీవిత చరిత్రను తెలియజేసి వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆదికవి, రామాయణ గ్రంథ రచయిత మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రామాయణ గ్రంథాన్ని రచించి అనేక విలువలను సమాజానికి అందించారని, రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని, మహాకవి వాల్మీకి జయంతిని అధికారికంగా పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది, బి.సి. సంఘం నాయకులు జక్కుల వెంకట రమణ, షకీన, వాల్మీకి సంఘం నాయకులు కె. ఉపేందర్ రావు, డి. శ్రీనివాస్ రావు, ఎం. నరసింహా రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు జి. వెంకట రామయ్య, కార్యదర్శి గజవెల్లి లక్ష్మీ వరప్రసాద్, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లా రావు, ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ ఈ గిర్ధావర్



**చీకటి వ్యాపారానికి కొత్త కిరణాలు**

**అక్రమార్కులకు ఆయనే ఓ ఆశాకిరణం**

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** పేదలకు అందాల్సిన బియ్యాన్ని పంది కొక్కుల్లా బొక్కుతున్న చీకటి వ్యాపారుల అరాచకాన్ని అడ్డుకోవాల్సిన అధికారి,తగుదునమ్మా అంటూ తగాధాలో తలదూర్చి విషయం బయటకు పొక్కకుండా నొక్కేసుకోండి అని మధ్యవర్తిత్వం చేయడం వెనక నెలవారీ ఎంత ముడుతున్నాయనే విషయం పై స్థానికంగా జోరుగా చర్చ నడుస్తోంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన అక్రమంగా రేషన్ బియ్యం వ్యాపారం చేస్తున్న వ్యాపారుడుని అడ్డుకోవాల్సిన అధికారే సెటిల్మెంట్ రాజాగా అవతారం ఎత్తి నిద్ర మత్తు నుంచి ప్రజలను మేల్కొల్పే ఉషా కిరణాల కంటే వేగంగా అక్రమార్కులకు సమాచారాన్ని చేరవేస్తూ పబ్బం గడుపుకుంటున్నాడు అనేది విశ్వసనీయ సమాచారం. అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోవడానికి ఎవరైనా యత్నిస్తే తగుదునమ్మా అంటూ తలదూర్చి విషయం బయటకు పొక్కకుండా ఇద్దరి మధ్య సయోధ్యలు కుదుర్చుదు అక్రమార్కులకు ఆశాకిరణంగా మారుతున్నాడు. దీంతో మండలంలో అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఇకనైనా సంబంధిత శాఖ జిల్లా అధికారులు స్పందించి అక్రమ రేషన్ దందాలో చక్రం తిప్పుతున్న ఆ ఆశా కిరణం పై లోతుగా విచారణ జరిపి చర్యలు తీసుకోని,అక్రమ రేషన్ దందాని కట్టడి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మా బ్రతుకులు చిందరవందరేనా?

**అగమ్య గోచరంగా మధిర చిరు వ్యాపారుల బ్రతుకులు.**

**చిరు వ్యాపారుల ఆకలి తీర్చేది ఎవరు?**

**మమ్మల్ని పట్టించుకునే నాధుడే లేరా?**







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** కరోనా సమయంలో వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిని కోలుకుంటున్న సమయంలో మెయిన్ రోడ్డుపై బడ్డీ కొట్లు తీసివేయడంతో బడ్డీ కొట్ల యజమానుల నెత్తిపై పిడుగు పడ్డట్లయ్యింది. నాడు బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా చిరు వ్యాపారుల బడ్డీ కొట్లు తొలగించి వాటిని పెట్టుకోవటానికి మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ప్రక్కన ఉన్న స్థలంలో మార్కింగ్ చేసి సుమారు 60 బడ్డీ కొట్లకు అనుమతించారు. మెయిన్ రోడ్డునానుకొని స్థలంలో ఉన్నా కూడా సరియైన విధానం లేక అస్తవ్యస్తమైన ఇరుకు రోడ్ల తో ఉండటంతో కస్టమర్లను ఆకర్షించలేక చాలామంది బడ్డి కొట్టు యజమానులు చేతులెత్తేసి తమ బడ్డీ కొట్లనుమూసివేశారు. అంతేకాక ఈ ప్రాంతాలు చెట్టు చేమ పెరిగి విషపురుగులకు ఆవాసంగా ఉండటంతో కొంతమంది అటుగా రావడానికే భయపడుతున్న సంఘటనలు. కొంతమంది మాత్రమే బడ్డీ కోట్లు తీసి అరకొర వ్యాపారంతో కాలంవెళ్లబుచ్చుతున్నారుమధిర మెయిన్ రోడ్ లో మూడు పూవులు ఆరు కాయలుగా ఉన్న చిరు వ్యాపారూల జీవితాలు బడ్డీల తొలగింపుతో తలకిందులై దెబ్బ తినడంతో కొంతమంది మధిర వదిలిపెట్టి వేరే ప్రాంతాలకు వలస పోయి వ్యాపారం చేసుకుంటున్నారు. కొంతమంది వ్యాపారులు బడ్డీ కోట్లు మూసివేసి మరల మెయిన్ రోడ్ లో చిన్న తోపుడు బండ్ల తో వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఎన్నికల తర్వాత మల్లు భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం కావడంతో చిరు వ్యాపారంలో ఆశలు నెలకొన్నాయి. మధిరకు మహర్దశ వస్తుందని సంతోషించారు. ఇప్పటికైనా అధికారులు చిరు వ్యాపారుల కోసం వ్యాపారం సాగే విధంగా బడ్డీ కొట్ల కోసం స్థలాలు కేటాయించి వారి వ్యాపారాలు యదేచ్ఛగా కొనసాగుతూ వారి జీవన విధానానికి అనుకూలంగా ఉండేటట్లు ఏర్పాటు చేస్తే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు నింపినట్లు అవుతుందని లేకపోతే చాలామంది చిరు వ్యాపారులు వారి వ్యాపారం కోసం అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి సరిగా వ్యాపారం లేకపోతే వారి జీవితాల్లో చీకట్లు నెలకొనే ప్రమాదం ఉంది. అంతేకాక కొంతమంది చిరు వ్యాపారులు వేరే ప్రాంతాలకు వలస వెళ్లే అవకాశం ఉందని ఇప్పటికైనా వీరి జీవితాల్లో వెలుగులు నింపటానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని చిరు వ్యాపారులు కోరుచున్నారు.

# మత్స్యకారులు చేపల పెంపకంతో ఆదాయం పెంచుకోండి

**–మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్**

**–చేప పిల్లలు పంపిణీ చేసిన ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో మత్స్య శాఖ వారి ఆధ్వర్యంలో పలు గ్రామాలకు ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం పిండిప్రోలు వెదుళ్ళు చెరువు పాతర్లపాడు పైనంపల్లి బచ్చోడు తదితర గ్రామాల మత్స్యకారులు పాల్గొని ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయబడుతున్న చేప పిల్లలను వారి వారి చెరువులలో వదలటం కోసం తిరుమలాయపాలెం మండల కేంద్రం ఎంపీడీవో కార్యాలయం నుండి తీసుకువెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ అధికారి శివప్రసాద్ ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మత్స్య శాఖ ఫీల్డ్ ఆఫీసర్ చాముండేశ్వరి, లక్ష్మణ్. పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు మత్స్యకారులు ఈ ఉచిత చేప పిల్లలను తమ తమ చెరువులలో పోసుకొని ప్రభుత్వం ద్వారా ఉపాధిని పొందుతారని మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వ యొక్క సదుద్దేశమని మత్స్యకారులు ఈ పథకం ద్వారా వారి చెరువులలో చేప పిల్లలలో పెంచుకోవడం ద్వారా ఉపాధి పొందుతారని ప్రతి గ్రామంలసోనూ మత్స్య సొసైటీలు కు ఈ చేప పిల్లలను పంపీయడం జరుగుతుందని విడతల వారీగా అన్ని చెరువులకు చేప పిల్లలను పంపిణీ జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేసినారు ఈ కార్యక్రమ ంలో.. .వార. వెంకటేశ్వర్లు, రామనబోయిన.వెంకటేశ్వర్లు, తగడబోయిన. కృష్ణ,కీసర శ్రీను. భాష బోయిన. వీరన్న,పులకాని.వెంకటేశ్వర్లు. కుంట .వెంకటేశ్వర్లు ,చింతల. యాదగిరి. వివిధ గ్రామాల నుండి వచ్చిన మత్స్య సొసైటీ అధ్యక్షులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**–మండల పరిషత్ కార్యాలయంలో శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన ఎంపీడీవో.... షేక్. షీలార్ సాహెబ్**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో. షేక్. షీలార్ సాహెబ్, శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్.షీలార్ సాహెబ్ మాట్లాడుతూ రత్నాకరుడు అనే ఒక సాధారణ వ్యక్తి నారద మహర్షి ఉపదేశించిన తారకమంత్రాన్ని జపిస్తూ సంస్కృత సాహిత్యంలో సంపూర్ణ జ్ఞానం పొంది వాల్మీకి మహర్షిగా మారిపోయారు. ఫలితంగా సమస్త మానవాళికి ఆదర్శప్రాయమైన శ్రీ రామాయణ మహా కావ్యాన్ని సంస్కృతంలో రచించి సంస్కృత ఆదికవిగా పేరుపొందారు అన్నారు. వాల్మీకి జయంతి రోజు ఆ మహానుభావుని జీవిత విశేషాలు తెలుసుకొని ఒక ఆదర్శ గురువుగా ఆయన చూపిన మార్గంలో నడవడమే ఆ మహర్షికి మనం ఇచ్చే నిజమైన గురుదక్షిణ అని ఇలాంటి మహనీయుల వేడుకలు జరుకుకోవటం సంతోషంగా ఉందని ఎంపీడీవో షేక్. షీలార్ సాహెబ్ తెలిపారు... ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్.శారదా దేవి...సీనియర్ అసిస్టెంట్. షేక్ హుస్సేన్, జూనియర్ అసిస్టెంట్. తిగుళ్ల. శ్రీనివాస్ , టైపిస్ట్. హుస్సేన్, అటెండర్లు,మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ మండల నూతన కార్యదర్శిగా ప్రభాకర్ ఎన్నిక

**ఎరుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

సిపిఎం పార్టీ 9వ మండల మహాసభను మండల కేంద్రమైన ఎరుపాలెం శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న మద్దాల ప్రభాకర్ ని మండల కమిటీ సభ్యులు ఎర్రుపాలెం మండల నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ సభ్యులుగా దివ్వెల వీరయ్య, గామాసు జోగయ్య, నల్లమోతు హనుమంతరావు, మేడగాని తిరుపతిరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, సగుర్తి సంజీవరావు, తోట సాంబశివరావు, షేక్ నాగుల మీ రా, నాగలవంచ వెంకటరామయ్య, షేక్ లాల, పసల జార్జిటెషన్, పెసరమల్లి ఈమెలమ్మ, రామిశెట్టి సురేష్, మద్దాల ప్రభాకర్, దూదిగం బసవయ్య 15 మంది ని మండల కమిటీ నూతన సభ్యులుగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులు మద్దాల ప్రభాకర్ ని మండల కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయం కట్టిన అయోధ్యలో ఓడిన బిజెపి

**–9వ మండల మహాసభ, సీతారాం ఏచూరి తదితర అమరవీరులకు సంతాపం**

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

కోట్ల రూపాయలను వసూలు చేసి రామాలయం పేరుతో ఎన్నికలలో లబ్ధి పొందాలని చూసిన మోడీ ప్రభుత్వం అధికారానికి కావలసిన సీట్లు సరిపడక చతికల పడిందనిఆలయం కట్టిన అయోధ్యలో లక్ష 48 వేల ఓట్ల తేడాతో ప్రజలు ఓడించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు విమర్శించారు. సిపిఎం పార్టీ 9వ మండల మహాసభ మండల కేంద్రమైన ఎర్రుపాలెం శుభమస్తు ఫంక్షన్ హాలు నందు ఏర్పాటు చేశారు.తొలుత సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గొల్లపూడి కోటేశ్వరరావు మండల మహాసభ ప్రారంభ సూచికగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. కామ్రేడ్ స్వర్గీ య జానీమియా నగర్ గాను, కామ్రేడ్ స్వర్గీయ పెరుమాళ్ళ వెంకటరామయ్య ప్రాంగణంగా పేర్లు నామకరణం చేసి మండల మహాసభలు ప్రారంభించారు. సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ స్వర్గీయ సీతారాం ఏచూరి తదితర అమరవీరులకు సంతాప సభను ప్రవేశపెట్టగా మహాసభ రెండు నిమిషాలు వారికి మౌనం పాటించారు.మండల మహాసభ కు పెసరమల్లి ఈమెలమ్మ, నల్లమోతు హనుమంతరావు, షేక్ నాగుల మీరా అధ్యక్షతన నిర్వహించారు. మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య కార్యదర్శి నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగా నున్న నాగేశ్వరరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఓట్ల కోసం అయోధ్యలో బాలరాముడిని ప్రాణ ప్రతిష్ట చేశారని అన్నారు. ఐదుగురు మఠం పీఠాధిపతులు ధ్వజం లేకుండా గోపురం లేకుండా ప్రాణ ప్రతిష్ట ఎలా చేస్తారని ప్రశ్నించారని అన్నారు. మసీదుల పైన శూన్య మాసంలో గుడి ఎలా కడతారని ప్రశ్నించారని అన్నారు. రేషన్ బియ్యాన్ని తలంబ్రాలుగా గ్రామాలలో ఇంటింటికి పంపించారని విమర్శించారు.



కమ్యూనిస్టు పార్టీల పని అయిపోతుందన్న వారికి కనువిప్పు కావాలని గతంలో మూడు సీట్లు వచ్చిన కమ్యూనిస్టు పార్టీ కొద్ది రోజుల క్రితం జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ అధికారాన్ని చేజిక్కించుకుందని అన్నారు.గత ప్రభుత్వ అవినీతిపై కమ్యూనిస్టులు పోరాటం చేశారు. ప్రజలలో మార్పు వచ్చింది ప్రజల పక్షాన నికరంగా నిలబడి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరుస్తామని కమ్యూనిస్టులు ఇచ్చిన హామీని నమ్మిన ప్రజలు 56% ఓట్లతో అధికారాన్ని కట్ట పెట్టారని అన్నారు. కమ్యూనిస్టులకు వచ్చినటువంటి అవకాశాలను వదిలిపెట్టకుండా అందిపుచ్చుకోవాలని ప్రజల పక్షాన నికరంగా పోరాటాలు చేసి విజయాలను సొంతం చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు ఉండరు అనే వారికి సమాధానం చెప్పాలి విద్య వైద్యం రైతులు వ్యవసాయ కూలీలు నిరుద్యోగ యువత తదితర సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీలు ఉంటాయని ప్రజలు ఆదరిస్తారని అన్నారు. మహాసభల అనంతరం ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుపై పోరాటాలకు కార్యకర్తలు సిద్ధం కావాలని ప్రజా ఉద్యమాలు చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో జరుగుతున్న యుద్ధాలకు అమెరికా కారణమని రష్యా ఉక్రెయిన్ పై యుద్ధం పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధాలు జరుగుతున్నాయని అన్నారు.యుద్ధాల ప్రభావం వలన భారతదేశ ప్రజల పైన భారాలు పడుతున్నాయని అన్నారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం వలన



పామాయిల్ వంటనూనెకి గిరాకీ పెరిగిందని అన్నారు. రేట్లు పెరగటం వలన పామాయిల్ తోటలు పెంచాలని రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని అన్నారు. యుద్ధాల వలన లీటర్ పెట్రోలు 300 రూపాయలకు పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ముస్లింల పైన మోడీ ఏ రీతిగా విషం కక్కుతున్నారో ఆ రీతిగా ఇజ్రాయిల్ ప్రవర్తిస్తుందని అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఓడించి ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 6 గ్యారంటీ ల హామీతో అధికార%శీ% లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ రైతు భరోసా వృద్ధాప్య పెన్షన్ మహాలక్ష్మి పథకం కౌలు రైతులు ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇవన్నీ ఏమైపోయాయని ప్రశ్నించారు. మహాసభలు నిర్వహించుకోవడం మేరకే కాదని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మహాసభలు నిర్వహించి వాటి పరిష్కారం దిశగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఓడిపోయామని పార్టీ కార్యకర్తలు దిగులు పడవద్దని గెలుపు కోసం పోరాటం చేయాలని పోరాడాలని అన్నారు.ఈ దోపిడీ సమాజం ఉన్నంతకాలం కమ్యూనిస్టులకు విజయాలు అంత సులువుగా రావని పోరాడితేనే విజయం సాధిస్తామని అన్నారు. విజయం వస్తే తిరిగిపోదని తెలిపారు. స్థానిక సంస్థలకు పార్టీ క్యాడర్ సిద్ధపడాలని మండలంలో పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. మండల మహాసభ ద్వారా ప్రతి కార్యకర్త చైతన్యవంతులై అలుపెరుగని పోరాటాలకు సిద్ధపడి విజయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్,చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు షేక్ బషీరుద్దీన్, డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక మిలిటంట్ పోరాటాలు నిర్మించాలి

**– అక్టోబర్ 20న టీ యు సి ఐలో ఐ ఎఫ్ టీ యు విలీనం పోస్టరావిష్కరణ**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**
2024అక్టోబర్ 20న హైదరాబాద్ లో జరిగే టీ యు సి ఐ లో ఐ ఎఫ్ టీ యు విలీన సభను జయప్రదం చేయండని సత్తుపల్లి సింగరేణి లో పోస్టరావిష్కరణ గురువారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సభలో పి ఎస్ సి డబ్ల్యూ యు , రాష్ట్ర నాయకులు ఏ శరత్ సి వై పుల్లయ్య మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం పై ప్రభుత్వాల యజమాల అణచివేత దోపిడీ పెరుగుతుందని కార్మిక వ్యతిరేక విధానాలు తీవ్రంగా ముందుకు వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక దోపిడీఏ కాకుండా మత ఉన్మాద దృక్పథంతో పాసిస్టూ విధానాలతో మోడీ ప్రభుత్వం ముందుకు వస్తున్నదనివారు అన్నారు. కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నదనివారన్నారు. దేశంలో కార్మికులు అందిం స్తున్న ఆక్సీక చట్టాలు సైతం సవరించి యాజమాన్యాలకు అనుకూలంగా మార్చుతుందని విమర్శించారు. అమల జాతి కంపెనీలకు సాగిలపడి మొక్కుతున్నదని కార్మికుల జీవితాలను సిద్ధం చేస్తున్నదని ప్రధాన రంగాలైన ప్రభుత్వ రంగాలన్నీ ప్రైవేటు వారికీ అప్పచెప్పుతున్నదని వారు అన్నారు. ప్రభుత్వ రంగాలలో పనిచేసే పర్మినెంట్ కార్మికులను తొలగిస్తున్నదని విఆర్ఎస్లను ఇచ్చే ఇంటికి పంపుతున్నారని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్లను పెంచుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ బిఎస్ఎన్ఎల్ ఎల్ఐసి లాంటి సంస్థలను ఆదాని అంబానీలకు అప్పనంగా ఇవ్వడం ప్రారంభించిందని మొత్తంగా కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని వారు విమర్శించారు. దేశ జనాభాలో 45 కోట్ల కార్మికుల కేవలం 6 కోట్లు మాత్రమే సంగటిత రంగంలో ఉన్నారు అని మిగతా 39 కోట్ల పైగా ఉన్న సంఘటన కార్మికులు జీవిస్తున్నారని వారికి కనీస వేతనాలు లేవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గా ఐక్యతకు,సమిష్టి ఉద్యమానికి, దేశ వ్యాప్త సంఘ నిర్మాణానికి పరితపించిందని నిర్దేశించిన లక్ష్యాలతో కొనసాగే దేశవ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేషించిందని వారు తెలిపారు. 14 రాష్ట్రాలలో సంఘటిత సంఘటన పనిచేసిన టియుసి ఐ లో విలీనమై కార్మిక వర్గ పోరాటాలు నిర్వహించబోతున్నామని వారు తెలిపారు. కార్మిక సంఘం కోసం కట్ల ప్రసాద్, గీగా సురేష్, రామకృష్ణ,యనమాల కనకయ్య, వి ప్రసాద్, రత్నాకట్, జయరాజ్, బి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం!

**–డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సైదులు**
**–గర్భిణీ బాలింతలకు పిల్లలకు పోషకాహారం పరిశుభ్రత పై అవగాహన**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**
హెల్త్ అండ్ ఐసిడిఎస్ డిపార్ట్మెంట్స్ కలిసి గుత్తి కోయల గుంపు సందర్శించడమైనది అక్కడ కొత్తగా ప్రమోషన్ పై అంగన్వాడి టీచర్ నియమించడం జరిగింది. గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ప్రజలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి పలు రకాల మందులు పంపిణీ చేశారు అలాగే గర్భిణీ బాలింతలకు మరియు పిల్లల తల్లిదండ్రులకు పోషకాహారం మరియు పరిశుభ్రత పై అవగాహన కల్పించారు .ఐదు సంవత్సరాలలో పిల్లలందరినీ బరువు ఎత్తు పరిశీలించి వారి పోషక స్థాం ఖ గురించి తల్లిదండ్రులకి అవగాహన కలిగించడమైనది. మూడు సంవత్సరాల్లో పిల్లలందరికీ బాలామృతం గుడ్లు టి హెచ్ ఆర్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సైదులు గారు కామేపల్లి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన గారు మరియు మెడికల్ సిబ్బంది





,ఐ సి డి ఎస్ కామేపల్లి ప్రాజెక్టు సిడిపిఓ దయామణి గారు సెక్టార్ సూపర్వైజర్ కృష్ణకుమారి అంగన్వాడి టీచర్ భవాని ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు కృష్ణయ్య

**–కేంద్ర,రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల పై ఉద్యమించాలి**
**–మాజీ ఎమ్మెల్యే కర్నాటి కృష్ణయ్య వర్ధంతి సభలో పోటు ప్రసాద్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించిన యోధుడు మాజీ ఎమ్మెల్యే కర్నాటి కృష్ణయ్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని ఖమ్మం ఉమ్మడి తొలి మాజీ శాసనసభ్యులు కర్నాటి కృష్ణయ్య వర్ధంతి సభ గురువారం నిర్వహించారు. తొలుత స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కమ్యూనిస్టు పార్టీలో చేరినప్పటి నుంచి తుది శ్వాస వరకు ప్రజా సమస్యల పరిష్కారం కోరకు పని చేశారని అన్నారు.పేదల కోసం ఎర్రజెండా ను నిరంతరం మోశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అనేక విజయాలు సాధించారని అన్నారు.నైజాం పాలకుల ఆగడాలను తరిమికొట్టేందుకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేశారని గురు చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై క్షేత్రస్థాయిలో ఉద్యమాలు చేయాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ నాయకులు హేమంతరావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్,



మండల కార్యదర్శి కర్నాటి భానుప్రసాద్,కనక బండి సీతారాములు,మల్లె బోయిన ఉపేందర్, పల్లపాటి అశోక్, మహేష్, కాశి బోయిన అయోధ్య, పోలంపల్లి నారాయణ, మాధవరావు,వల్లాల కృష్ణ, మల్లయ్య,నారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న నరసయ్య మృతి భాదాకరం

**– నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నేతల్లో**
**– జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి**
**– మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్**
**అక్టోబర్ 17 :**
మండల పరిధి పేరువంచ గ్రామ పంచాయితీ పరిధిలో గల ఎన్ టి ఆర్ నగర్ కు చెందిన కొంత మంది కి బుదవారం అదే గ్రామంలో కారు రోడ్డు ప్రమాదంలో ఖమ్మం ప్రభుత్వ దావఖానాలో చికిత్స పొందుతూ క్షత గాత్రుడు మంచాల చిన్న నరసయ్య మృతి చెందిన విషయం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు హుటా హుటీ చిన్ననరసయ్య పార్థీవ దేహాన్ని వారు సందర్శించి నివాళులు అర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు నివాళులు అర్పించిన వారిలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు పేరువంచ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టి యు సి ఐలో ఐ ఎఫ్ టి యు వీలీన సభను జయప్రదం చేయండి

**–ఐఎఫ్టియు పాలేరు ఏరియా కమిటీ కార్యదర్శి పగిడికత్తుల రామదాస్**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



అక్టోంబర్ 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే టి యు సి ఐ లో ఐ ఎఫ్ టి యు విలీన సభను జయప్రదం చేయాలనీ ప్రభుత్వ హాస్పిటల్ కాంటాక్ట్ కార్మికులు వీలిన సభ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు పాలేరు ఏరియా కార్యదర్శి పగిడి కత్తుల రామదాసు మాట్లాడుతూ... మన రాష్ట్రంలో ఐఎఫ్టియు 1978లో ఏర్పడిందని తెలిపారు. 14 రాష్ట్రాల్లో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న టియుసిఐ నాయకత్వంలో గత సంవత్సరం కాలంగా అనేక వ్యాపాలుగా చర్చించి ఉమ్మడి ప్రణాళికను ఆమోదించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఐఎఫ్టియును టి యు సి ఐ లో విలీనం కావడం కోసం కొనుకున్నారని తెలిపారు. విలీనం దేశవ్యాప్తంగా కార్మిక వర్గానికి ఐక్యత కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వెంకట్, హిరాలాల్,ఆనంద్, సుజాత,వీరకుమారి,సైదా వాలి,యశోద,కౌసల్య, ఎస్కే అక్బర్, జానమ్మ, రఘు,విజయ, అమరావతి,లక్ష్మి,కరణ్ సింగ్ పాల్గొన్నారు.

# మద్దులపల్లిలో వైభవంగా వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణం!



**కామేపల్లి,సూర్య మేజర్ న్యూస్**
కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామం లోని పెద్దమ్మ తల్లి ఆలయంలో వెంకటే శ్వర స్వామి వారి కళ్యాణం ను ఆలయ కమిటీ అధ్యక్షులు సురబాక రాజు, సుర బాక రామ్మూర్తి ల ఆధ్వర్యంలో గురువా రం వైభవంగా నిర్వహించారు.కళ్యాణ మును పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో భక్తులు, గ్రామస్తులు నిర్వ హించారు.అదే విధంగా ఆధ్యాత్మిక భజ న కార్యక్రమాలను కూడా నిర్వహించారు. గ్రామ పురవీధుల్లో ప్రదర్శించిన కోలాట ప్రదర్శనలు, బంజారా మహిళల సాంప్ర దాయ నృత్యాలు అందరినీ ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమంలో పూజారి తాళ్లూరి జనార్దన్ స్వామి, ఆకి హరినాథ్ బాబు, రంగనాయకమ్మ, మన్యం సీతారా మయ్య, సామ వెంకయ్య, మడిగ సందీప్ వరికొల్లు ముత్తయ్య, సుగుణమ్మ, రాసాల గురవమ్మ, అనంత రాములు, పోలేబోయి న శ్రీను, పడిగ రమేష్, అడప రామనా థం,కొండలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు హామీలను అమలు చేయండి




**-రైతు భరోసాతో పాటు కూలీ భరోసాను ఇవ్వండి**

**-బికెఎంయు నాయకులు తాటి**

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్ :**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు హామీలను తక్షణం అమలు చేయాలని భారత్ ఖేత్ మజ్దూర్ యూనియన్ (బికెఎంయు) జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు మాత్రం పూర్తి స్థాయిలో అమలవుతుందని మిగిలిన గ్యారెంటీలపై ప్రభుత్వం దృష్టిసారించాలని ఆయన కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం గురువారం జిల్లా అధ్యక్షులు పగిడిపల్లి ఏసు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్ భవన్ జరిగింది. సమావేశంలో తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేద మహిళా కూలీలకు ఏడాదికి రూ.19వేలు, వృద్ధులకు రూ. వేలు దివ్యాంగులకు రూ. 6వేల నెలవారి సింఛన్ ఇస్తామని హామీ ఇచ్చాదని హామీని నిలబెట్టుకోవాలన్నారు. నిరుపేదలకు ఎటువంటి పై తనివ్వకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. పెరిగిన నిత్యావసర వస్తువుల వనలు కరత్రా ఖర్చులలో పూర్తిగా వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కూలీల పరిస్థితి ఇబ్బందికరంగా మారించన్నారు. యం సరైన రీతిలో లేక ఆర్థిక ఇబ్బందులు పదుతున్నారని ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఆర్థిక చేయూతనివ్వాలని ఆయన కోరారు. రైతులకు రైతు భరోసా అనులు చేస్తామని ప్రకటించారని అదే రీతిలో రూలీలకు ప్రభుత్వం అండగా నిలిచి హెూలీ భరోసాను ప్రకటించాలని తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు, వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారానికి త్వరలో పోరాట కార్యవరణ రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బికెఎంయు నాయకులు పగిళ్ల వీరభద్రం, రామలక్ష్మి పిల్లల రాంబాబు, భూక్యా సేనియా తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దు..

**-మండల ప్రత్యేక అధికారి హుస్సేన్ నాయక్.**



**సత్తుపల్లి మేజర్ / వేంసూర్ సూర్య న్యూస్:**

రైతులు ఆరుగాలం పండించిన పంటను ప్రభుత్వం కొనుగోలు చేసే క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఐకెపి, సొసైటీల సభ్యులకు మండల ప్రత్యేక అధికారి హుస్సేన్ నాయక్ తెలిపారు. గురువారం స్థానిక రైతు వేదికలో ఐకెపి, సొసైటీ సీఈఓ ల తో సమీక్ష సమావేశాన్ని మండల వ్యవసాయ అధికారి పి రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సన్న , ఆ కేంద్రాల వద్ద తప్పనిసరిగా పర్దాలు, టెంటు, కుర్చీలు, మంచినీళ్లు, టాయిలెట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా తేమ శాతం చూసే యంత్రాలు, వడ్లు కొలిచే కాటాలు, లైటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. సరిహద్దు గ్రామా ల్లోని కేంద్రాల వద్దకు ఆంధ్ర రాష్ట్రం నుంచి అక్రమంగా ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లయితే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతు ందని, దీనిలో భాగంగానే సరిహద్దు గ్రామాల వద్ద పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు సమన్వయంతో ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో తాసిల్దార్ ఎంఏ రాజు, ఎంపీడీవో రమాదేవి, ఎంపీ ఓ రంజిత్ కుమార్, ఏపిఎం శ్రీనివాస్, సత్తుపల్లి మార్కెట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మలి దశ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడుగా.. చందూనాయక్



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 17)తొలి,మలి ఉద్యమం..1968,69 తెలంగాణ రాష్ట్రంలో తొలి దశ ఉద్యమం జరిగేటప్పుడు ఉద్యమ కారులు ఎంతో శ్రమించినటువంటి కళాకారు. తొలి దశలో ఎంతోమంది కళా కారులు వీర మరణం పొందారు .వీర మరణం పొందిన కుటుంబాల పిల్లలు అనాధలుగా రహదారుల వెంట బిక్షం ఎత్తు కుంటున్నారు.అలాంటి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత మన ప్రభుత్వా లపైన ఉంద నినా అభిప్రాయం. ఇప్పటికైనా తొలి దశ మలిదశ ఉద్యమకారులు గుర్తించి వారికి న్యాయం చేయవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తున్నటువంటి కళాకారులు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడుగా సింగరేణికి చెందిన భూక్య చందూనాయక్ను నియమిస్తూ చైర్మన్ చీమ శ్రీనివాస్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.తెలుగురాష్ట్రాలు ఉమ్మడిగా ఉన్నప్పుడు గిరిజన బంజారా సామాజిక వర్గానికి చెందిన చందూనాయక్ కారేపల్లి మండల టీఆర్ఎస్ అధ్యక్షుడుగా పని చేశారు. అంతే కాకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్నారు.రాష్ట్ర కమిటీ ఆదేశాలతో జిల్లా ఉపాధ్యక్షుడుగా నియామకమైన చందూనాయక్ను పలువురు అభినందించారు.

## విధుల్లో చేరిన డీఎస్సీ ఉపాధ్యాయులు



**సత్తుపల్లి మేజర్/ వేంసూర్ సూర్య న్యూస్**

డీఎస్సీ 2024లో ఎంపికై కౌన్సిలింగ్లో నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు తమకు కేటాయించిన స్థానాల్లో విధుల్లో చేరుతున్నారు. దీనిలో భాగంగా మధుర మండలానికి 43 మంది ఉపాధ్యాయులు నియామకం కాగా గురువారం నాటికి 40 మంది రిపోర్ట్ చేసి విధుల్లో చేరినట్లు మండల విద్యాశాఖ అధికారి చలంచర్ల వెంకటేశ్వరరావు తెలిపారు. మండలంలో ఇంకా ఉన్నత ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 45 ఖాళీలు ఉన్నట్లు ఎంఈఓ తెలిపారు. విధుల్లో చేరిన ఉపాధ్యాయులను పి ఆర్ టి యు, యుటిఎఫ్ సంఘాల బాధ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## మరి కొన్ని మసీదులకు ఆర్థిక సహాయం



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఇటీవల రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఖమ్మం నగరం కు చెందిన మొత్తం 63 మసీదుల అభివృద్ధి నిమిత్తం లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం ప్రకటించిన నేపథ్యంలో చెక్కుల పంపిణీ సందర్భంగా గైర్ హాజరైన మసీదుల బాధ్యులకు గురువారం ఉర్దూగర్ షాది ఖానాలో ఇచ్చారు. కాగా, మరో 8 మసీదులకు కూడా సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటే బాబా , ఖమ్మం ఉర్దూ ఘర్ షాది ఖానా డైరెక్టర్ సలీం ల ప్రాతినిధ్యంతో లక్ష రూపాయలు చొప్పున నిధులు మంజూరయ్యాయి. వాటికి సంబంధించిన చెక్కులను మూడు లేదా నాలుగు రోజులలో పంపిణీ చేయనున్నారు. మంజూరుకు సంబంధించిన చెక్కులను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటే బాబా , ఖమ్మం ఉర్దూగర్ షాదిఖానా డైరెక్టర్ సలీం , మసీద్ జైన్ ఇమామ్ హాఫీజ్ జవ్వాద్ అహ్మద్ , 38వ డివిజన్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్దుల్ ఖదీర్ లు పంపిణీ చేశారు. అదేవిధంగా గాంధీచౌక్ ఈద్గా అభివృద్ధి నిమిత్తం 15 లక్షలు , రఘునాథపాలెం మండలంలోని బూడిదం పాడు గ్రామంలో గల ఖబరిస్తాన్ చుట్టూ ప్రహరీ గోడలకు నిమిత్తం పాతిక లక్షలను మంజూరు చేయాలని చోటేబాబా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి , నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరావుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చోటేబాబా , ఖమ్మం ఉర్దూ ఘర్ షాది ఖానా డైరెక్టర్ సలీంలకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మసీదులకు చెందిన కమిటీకి సంబంధించిన బాధ్యులు పాల్గొన్నారు.

## గేదె మృతి విద్యుత్ షాక్తో గేదె మృతి

**బోనకల్ సూర్య మేజర్ న్యూస్**



విద్యుత్ షాక్ తో గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నారా యణపురం గ్రామంలో చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. రైతు నంబూరు వెంకటేశ్వర్లు చెందిన సూడి గేదె రోడ్డు ప్రక్కన ఉన్న పొలం వద్ద మేతకు వెళ్లే క్రమంలో ట్రాన్స్ఫార్మర్ ఎర్త్వైర్కు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని, విద్యుత్ అధికారులు సంఘటనను గుర్తించి బాధిత పశు రైతును ఆదుకోవాలని, రోడ్డు ప్రక్కన ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు విద్యుత్ స్తంభాలకు ఎలాంటి సెక్యూరిటీ ఏర్పాటు చేయకపోవడమే గేదె మరణానికి కారణమని బాధితుడు ఆరోపించాడు. గతంలో కూడా ఇదే గ్రామానికి చెందిన రైతుకు సంబంధించిన ఎద్దు విద్యుత్ షాక్ గురై మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు దృష్టి సారించి ట్రాన్స్ఫార్మర్ చుట్టూ ములకంచె వేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## నిరుపేద ఎంబిబిఎస్ విద్యార్థినికి 20వేల రూపాయలు ఆర్థిక సాయం

**- దాతలు చల్లగుళ్ళ నిఖిల్ .గౌతమి**

**- చదువు పూర్తయ్యే వరకు ప్రభుత్వం తరుపున మా వంతు సాయం ఎల్లప్పుడూ ఉంటుంది**

**- ఎమ్మెల్యే మట్ట దంపతులు**



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్:**

స్థానిక గుడిపాడు కు చెందిన నాయకపోడు గిరిజన కులానికి చెందిన రాజిని ప్రసాదు నాగమణి దంపతుల కుమార్తె శివ భార్గవి ఇటీవల నీట్ లో సీటు సంపాదించింది ఈ సందర్భంగా నిరుపేదలైన వారి కుటుంబం ఎంబిబిఎస్ చదవడానికి అయ్యే ఖర్చు కోసం పత్రికలను ఆశ్రయించగా అమెరికాలోని నివసిస్తున్న కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహారావు కుమారుడు చల్లగుళ్ళ నిఖిల్ దంపతులు ఆ విద్యార్థినికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయన్ని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఆ విద్యార్థిని చదువు పూర్తయ్యే వరకు ప్రభుత్వం తరుపున మా వంతు ఎలాంటి సహాయం అయినా మా తరుపున చేస్తామని ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కొమరం భీం 84వ వర్ధంతి



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్ )–** మండలం కొమరం భీం కార్యాలయంలో కొమరం భీం 84 వ వర్ధంతి సందర్భంగా ఆదివాసి రాష్ట్ర నాయకులు సోయం సత్యనారాయణ అరేం ప్రశాంత్ కొమరం భీం విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జల్, జంగల్, జమీన్ నినాదంతో అడవి బిడ్డల స్వేచ్ఛ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన యోధుడు, గిరిజనుల ఆరాధ్య దైవం కోమరం భీమ్ అని కొనియాడారు.తమ భూముల్లోంచి నిర్దాక్షిణ్యంగా గెంటేయడంతో కొమురం భీం ఆధ్వర్యంలో 1940 'జోడేఘాట్(బాబేఝరి) సాయుధ తిరుగుబాటు మొదలైంది. ఆదివాసీల స్వయం పాలన కోసం ఆయన చేసిన జోడేఘాట్ తిరుగుబాటు మహోజ్వల చరిత్రగా నిలిచింది.ఆయన పోరాట స్ఫూర్తి ఆదర్శం. కొమురం భీం ఆశయ అడుగు జాడల్లో పయనిద్దామని పిలుపునిచ్చారు. ఆదివాసి అభివృద్ధి పోరుబాట కోసం నిరంతరం కృషి సాధనతో నా గిరిజనం అడవుల్లో కొండల్లో పడుతున్న బాధలను కష్టాలను తొలగించాలని అభివృద్ధి చెందాలని రాజకీయ చైతన్యం రావాలన్నారు. వైద్య, విద్య, ఉపాధి ఉద్యోగం వ్యాపారాల్లో అన్ని రంగాల్లో ముందు ఉండాలని లక్ష్యంతో హక్కులు జీవోలు చట్టాలు సంస్కృతులు సంప్రదాయాలు కోల్పోకుండా వాటి పరిరక్షణకై కొమరం భీమ్, స్ఫూర్తితో ఈ తరం యువతకు ఆదర్శం ప్రతి గ్రామ గ్రామ వాడ వాడ కొమురం భీమ్ పోరాట చరిత్ర స్ఫూర్తి తో ముందుకు సాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోంద్రు శ్రీరాములు, పదం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయండి

## –ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలరావు పిలుపు




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు కార్మికులకు పిలుపునిచ్చారు.గురువారం జూలూరుపాడు మండల కేంద్రంలోని కెజిబివి వర్కర్లతో కలిసి గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ ఈనెల 20న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభలో జిల్లాలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. టియుసిఐ 14 రాష్ట్రాల్లో విస్తరించి సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తుందని, రానున్న రోజుల్లో టియుసిఐ ఆధ్వర్యంలో కెజిబివి గురుకులాల్లో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలపై దేశవ్యాప్త ఆందోళన చేపడతామన్నారు.దేశంలో మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై 12 గంటల పని విధానం తీసుకొచ్చేందుకుప్రయత్నం చేస్తుందన్నారు. తద్వారా కార్మిక హక్కులను కాలరాయాలని కేంద్రం చూస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను తిప్పికొట్టేందుకు బలమైన విప్లవ కార్మిక సంఘంగా టియుసిఐ ఉంటుందన్నారు. ఐఎఫ్టియు ని టియుసిఐ లో విలీనం చేయడం కొరకు సభ నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.కార్మిక వర్గమంతా విలీన సభలో పాల్గొని విజయవంతం చేయాలని గోపాల్ రావు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్ధు, శిరీష, రాధ, స్వరూప, రమాదేవి, స్రవంతి, సునిత, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీల్లో లోపించిన పారదర్శకత

## –ఇందిరమ్మ కమిటీ అధికార పార్టీ కమిటీగా ఉందన్న సిపిఎం

## –అన్ని వర్గాల ప్రజలను కమిటీలో ఉంచాలని డిమాండ్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పరదర్శకత లోపించిందని సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లమల్ల చందర్ రావు అన్నారు. గురువారం గుండెపుడిలో సిపిఎం శాఖ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చందర్ రావు మాట్లాడుతూ గ్రామ సభలను నిర్వహించి గ్రామాల్లో అన్ని వర్గాలకు చెందిన అర్హులైన వారిని ఎంపిక చేయాలనీ, కమిటీలో అధికార పార్టీకి చెందిన వ్యక్తుల జోక్యం లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వం అధికారుల సూచనల ద్వారా అన్ని వర్గలకు చెందిన ప్రజలతో కమిటీ ఏర్పాటు చేయడం ద్వారానే అసలైన నిరుపేదలకు న్యాయం జరుగు తుందన్నారు. ఈ కమిటీ గ్రామ అభివృధ్ధి కమిటీలుగా గుర్తించాలే తప్ప రాజకీయ, అధికార పార్టీ కమిటీగా ఏర్పాటు చేయవద్దని, రాజకీయ కమిటీ చేస్తే అర్హులకు న్యాయం జరగక పోగా అధికార పార్టీ నాయకులకే ప్రభుత్వ పథకాలు దక్కే అవకాశం ఉంటుందన్నారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామ సభలా ద్వారా నిర్ణయించకుండా తమ అనుకూల మైన కార్యకర్తలకు, కమిషన్ లు ఇచ్చిన వారిని మాత్రమే ఎంపిక చేయడం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, దళితబంధు, బీసీ, మైనారిటీ బందు లు రాజకీయ జోక్యం వల్ల భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరిగాయని గుర్తుచేసారు. అందుకే ప్రజల ఆగ్రహానికి గురై అధికారాన్ని కోల్పోయారన్నారు. గత ప్రభుత్వ తీరును కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిలో ఉంచుకుని ప్రజా సంక్షేమ పథకాల అమలులో అధికార పార్టీ నాయ కులకు అవకాశం లేకుండా గ్రామ సభలు నిర్వహించి అర్హులను గుర్తిం చాలన్నారు.ఇప్పటికే మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీలో ఎవ్వరికి అవకాశం ఉండదని, తాము చెప్పిందే అధికారులు చేస్తారని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పుకుంటున్నారని అన్నారు.

అదే జరిగితే ప్రజలను సంఘటితం చేసి భారీ స్థాయిలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు భానోత్ మధు, గడిదేశీ కనకరత్నం, శాఖ కార్యదర్శి ఇల్లంగి సీతారాములు, సభ్యులు ఇస్లావత్ భద్రు, జమ్మి యస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రె గుట్టలో ఘనంగా కొమరం భీమ్ 84వ వర్ధంతి



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** ఆదివాసి హక్కుల పోరాటయోధుడు గోండు బొబ్బిలి కొమరం భీమ్ 84 వ వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో గురువారం మహిళా శక్తి మహిళల ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కొమరం భీమ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహిళా శక్తి గ్రూపు మహిళలు మాట్లాడుతూ అవినీతిపరుల ఆగడాలను తుది ముట్టించే దిశలో అలుపెరగని పోరాటం చేసిన కొమరం భీమ్ పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఆయన తుది శ్వాస వరకు ఆదివాసీల శ్రేయస్సు కై పోరాటాలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోయం జయమ్మ, సున్నం సరోజినీ, నాగమణి, సోయం సుశీల, సమితి రాధ, కుంజ శ్రీవల్లి, కుంజా స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్టీవో కార్యాలయంలో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి జి. సదానందం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్ర మాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ వాల్మీకి మహర్షి చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర ్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అద్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీ యుడు వాల్మీకీ ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని, కృషి ఉంటే మనుషులు ఋషు లవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి సదానందం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ వితరణ

## – హాజరైన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మోహన్ బాబు



**కరకగూడెం, సూర్య (మేజర్న్యూస్) –** మండలపరిధిలోని మండల పరిషత్ రేగళ్ల పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నోట్ బుక్స్ ను వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ రూప్లా నాయక్, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మోహన్ బాబు పాల్గొని వారి చేతుల మీదుగా నోట్ బుక్స్ అందజేశారు. నోట్ బుక్స్ అందుకున్న చిన్నారులు ఆనంద వ్యక్తం చేశారు. విద్యార్థులు పాఠశాలలో ఆడుకుంటుంటే వాతావరణ ఆహ్లాదంగా మారిపోయింది. అనంతరం వారు మాట్లాడుతూ ఎక్కువ కాలం మన్నికను దృష్టిలో ఉంచుకొని క్లాస్మేట్ నోట్ బుక్స్ అందజేసినట్లు తెలిపారు. ఖర్చుకు ఏ మాత్రం తగ్గకుండా సుమరు 150 నోట్ బుక్స్ ను 36 మంది చిన్నారులకు అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మోహన్ బాబు, కొల్లి ఫౌండేషన్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ రూప్లనాయిక్, బి.శంకర్, పాఠశాల హెడ్మాస్టర్ బి.వీరన్న, ఉపాధ్యాయులు టీ.సుజాత, అంగన్వాడి టీచర్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఊకె ఎంకప్ప దశదినకర్మలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన ఊకె ఎంకప్ప దశదిన కర్మ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పాల్గొని ఎంకప్ప చిత్రపటానికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ క్రమంలోనే కుటుంబ సభ్యులను పరామర్శించారు పరామర్శించిన వారిలో మాజీ జెడ్పిటిసి పైడితో పాటు మాజీ సర్పంచ్ ఊకె వెంకటేశ్వరరావు, దళిత సంఘం నాయకులు బొజ్జా రమేష్, మండల యువజన నాయకుడు బొల్లికొండ ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## కల్లోజిని పరామర్శించిన రత్నకుమారి



**లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని హేమచంద్రపురం కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి చనిపోయిన విషయం అందరికీ తెలిసినదే. ఈ క్రమంలో కరిష రత్నకుమారి గురువారం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి అమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల రమేష్, సిపిఐ నాయకులు ఎర్రయ్య, కనితి నాగమణి, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**కొత్తగూడెం క్రైమ్,సూర్య(మేజర్ న్యూస్) –** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ అన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఆయన చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అధ్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రధాన కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) –** సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా డైరక్టర్ (ఈ,ఎం, ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు హాజరయ్యారు. ముందుగా మహ ర్షి వాల్మీకి చిత్ర పటానికి ముఖ్య డి.సత్య నారాయణ రావు, శాఖాధిపతులు, అధికారులు, ఉద్యోగులు ఆయనకు ఘనంగా పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలం ాామ్ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. జీవితం లో మార్పు అనేది సహజం అని బోయ వాడైన రత్నాకరుడు (వాల్మీకి) దారి దోపిడీలు చేసే స్థాయి నుండి రామాయణ ఇతిహాషం రచించి వాల్మీకి మహర్షిగా మార్పు చెందారని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ తమలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, చెడుని వదిలి వ్యక్తి గత జీవితం లో , మన వృత్తి లో కూడా అనుకున్న స్థాయికి ఎదగాలని కోరారు. అదే విధముగా మనం కూడా గత ఏడాది ఏవిధముగా మన సంస్థకి నిర్దేశించిన లక్ష్యాలను ఏవిధముగా సాధించామో, ఈ ఏడాది కూడా మన లక్ష్య సాధనకు సమిష్టి కృషిచేసి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అసోసియేషన్ లైజనింగ్ ఆఫీసర్ హరి శంకర్, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(హెచ్ఆర్డి) వి.కృష్ణయ్య, జిఎం(ఈ,ఎం) యూజి మైన్స్ వై.రఘు రామి రెడ్డి, జిఎం(వెల్ఫేర్ , ఆర్సి) పి.సామ్యూల్ సుధాకర్, జిఎం టెక్నికల్ సర్వీస్ సోమయాజులు వి రామ మూర్తి, జిఎం(ఎఫ్,ఏ) ఎం.సుబ్బా రావు, జిఎం(పర్సనల్) ఈఈ , సిఎస్ఆర్ బెనెడిట్ట్ నికోలస్, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో వాల్మీకి జయంతి వేడకలు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయములో స్వర్గీయ వాల్మీకి మహర్షి జయంతి వేడకను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఓటు జిఎం జి.వి. కోటి రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి భారతీయ కవి, రామాయణ రచంఋత అని వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. పురాణాలలో వాల్మీకిని మొదట బోయ వానిగా, దొంగగా జీవించారని, అయితే వాల్మీకి బ్రహ్మపుత్రుడని, సత్యయుగంలో బ్రహ్మ ఆగ్రహానికిలోనై శాపగ్రస్తుడయ్యాడని, ఆ శాపం వలన అతడు పతితుడై, క్రూర కర్మలు చేయుచూ బోయలతో కలిసి పోవడం జరిగింది అని తెలిపారు. వల్మీకం' అంటే 'చీమల పుట్ట'. వల్మీకం నుంచి పునర్జన్మ పొందిన వాడు కావడం వల్ల 'వాల్మీకి' అయినాడు!.

'గజదొంగ'గా జీవిత మొకటయితే మహా ఋషిగా 'మహర్షిగా' దిద్దుకున్న జీవితం మరొకటి! ఆది కావ్యంగా రమణీయ కథా కావ్యంగా 'రామాయణం' చిరస్మరణీయం. అలాంటి రామాయణానికి ఇంటి పేరు వాల్మీకి! అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టి యూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎజిఎం(ఫైనాన్స్) కే హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డీజీఎం (ఐఈడి) ఎన్ .యోహాన్, ఇంచార్జ్ క్వాలిటీ డిపార్ట్మెంట్ మదన్మోహన్ సీనియర్ పిఓ ఎం. మురళి, జి సంఘమిత్ర, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు సిహెచ్ సాగర్, జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

## రుణాలకు తక్కువ వడ్డీ అందిస్తున్నది డిసిసిబి బ్యాంక్

### –రైతులు బ్యాంక్ ల్లో ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచన
### –ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో మేనేజర్ మానుష



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** సహకార పరపతి సంఘం(సొసైటీ) కార్యాలయంలో జూలూరుపాడు డీసీసీబీ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ సిహెచ్ మానుష రైతులకు ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సును నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ మానుష మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా బ్యాంకులలో ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. మండల ప్రజలు ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలన్నారు. రైతులకు అవసరమైన అన్ని రకాల రుణాలను డిసిసిబి బ్యాంకు అతి తక్కువ వడ్డీకే అందిస్తుందని,బంగారంపై రుణాలను తమ బ్యాంకు అందిస్తుందని తెలిపారు. బ్యాంకులో డిపాజిట్లు చేసుకోవచ్చని, రాష్ట్రంలో డిపాజిట్లకు అత్యధిక వడ్డీ రెట్లు డిసిసిబి బ్యాంకులో అందిస్తున్నాయని తెలిపారు. రైతులకు బ్యాంకుల లావాదేవీలపై అవగాహన నిమిత్తం నాబార్డ్ వారి సహకారంతో రైతులకు ఆర్థిక అక్షరాస్యత అనే కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని బ్రాంచ్ మేనేజర్ మానుష తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చీమలపాటి బిక్షం,సొసైటీ కార్యాలయ సెక్రెటరీ రమణారెడ్డి, సంఘ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అంగనవాడి టీచర్లను మెయిన్ టీచర్‌గా గుర్తించి పూర్తి వేతనం చెల్లించాలి

### ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీల ధర్నా




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలోని 4,000 మంది అంగనవాడి టీచర్లను మినీ నుండి మెయిన్ టీచర్లగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని, ట్రెజరీలలో అప్డేట్ చేయాలని కోరుతూ గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సిడిపిఓ అధికారిని అరుణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాకు ప్రాజెక్టు అధ్యక్షురాలు రాంబాయి అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబీ, అంగన్వాడి ఇల్లందు ప్రాజెక్టు కార్యదర్శి కల్లేపల్లి మరియా, సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణలు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ నుండి మెయిన్ అయిన 4,000 మంది అంగన్వాడీ టీచర్లకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని, వీరికి హెల్పర్లను నియమించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నివారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా నాలుగు వేల మంది మినీ అంగన్వాడీ టీచర్స్ ను 2024 జనవరి 1 నుండి మెయిన్ అంగన్వాడి వాడి టీచర్లుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గత ఐదు నెలలుగా వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలే చెల్లించారన్నారు. ఈ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు ఐసిడిఎస్ మంత్రి కి వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక శాఖ ట్రెజరీలో 4,000 మందిని మెయిన్ టీచర్లుగా గుర్తించినట్టు అప్డేట్ కాలేదని అధికారులు చెబుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మినీ అంగనవాడి టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించిందా లేక మోసం చేసిందా అనే అనుమానాలు కలుగుతున్నాయన్నారు. ఈ సమస్యలు రాకుండా చూడాల్సినటువంటి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల మీద ఉందన్నారు. అంగన్వాడి టీచర్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని అన్నారు. తక్షణమే వీరికి పూర్తిస్థాయి వేతనం చెల్లించాలని వెంటనే అంగన్వాడీ ఆయాలను నియమించాలని లేనిపక్షంలో రానున్న రోజుల్లో సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోశాదికారి షేక్ ఫాతిమా,బి సుజాత, పి వెంకటమ్మ ,శ్రీలత, వై కుమారి, దేవమణి, వి ఉమా, ఎస్ సుజాత, ఎస్ మంగ, సారమ్మ, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కమిటీలలో మైనార్టీలకు మొండి చెయ్యి

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా



**కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా నియమించిన ఇందిరమ్మ కమిటీలల్లో మైనారిటీలకు ప్రభుత్వం మొండి చెయ్యి చూపించిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలలో రూ 5 లక్షలు అందిస్తున్నందున లబ్దిదారులను ఎంపిక చెయ్యటానికి గాను, ఏర్పాటు చేయనున్న కమిటీలలో సభ్యులుగా మైనారిటీలను నియమించకుండా అన్యాయం చేసారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనారిటీ సలహాదారులుగా ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు షబ్బీర్ అలీ సహితం ఈ విషయంలో మౌనం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇందిరమ్మ కమిటీలలో సభ్యులుగా మైనారిటీలు లేని కారణంగా నిరుపేద మైనార్టీ వర్గాలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది అని అభిప్రాయం వ్యక్తం చేశారు. మైనారిటీ ఓటు బ్యాంకుతో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు సముచిత స్థానం కల్పించడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఇందిరమ్మ కమిటీలు వెయ్యడానికి విడుదల చేసిన జీఓ నంబర్.33ను సవరించి మైనారిటీలకు అవకాశం కల్పించాలని కోరారు.

# సీ.ఏచ్.సీ లో వైద్యుల,సిబ్బంది కొరత తీర్చాలి

### సి-ఎఆర్ఏం,డిజిటల్ ఎక్సరే మిషన్ లు ఏర్పాటు చేయాలి

### అంబులెన్స్ సదుపాయం కల్పించాలి

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పట్టణ పరిధిలోని ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు వైద్యుల, సిబ్బంది కొరత తీర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సి-ఎఆర్ఏం మిషన్, డిజిటల్ ఎక్సరే మిషన్ లేకపోవడంతో ప్రమాదాలు జరిగి ఎముకల సమస్య వస్తే ప్రైవేట్ లో పరీక్షలు చేపించుకునే ఆర్థిక స్థోమత లేక ప్రజలు ఆర్దిక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా సరిపడ వైద్యులు లేక ఉన్న వైద్యులు సమయానికి రాక రోగులు గంటల తరబడి ఆసుపత్రిలో పడిగాపులు కాస్తున్నారని, రోజుకు 600 మందికి పైగా ఔట్ పేషెంట్లు వచ్చే ఆసుపత్రికి కేవలం 50 బెడ్లు మాత్రమే ఉండటం వల్ల భద్రాచలం, కొత్తగూడెం లకు పంపాల్సి వస్తుందని,ఫ్రీజర్ బాక్స్ ల సదుపాయం కల్పించాలని,లక్ష ముపై వేల జనాభా ఉన్న పాల్వంచలో ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్ సదుపాయం లేకపోవడంతో అత్యవసర సేవలకు ఆసుపత్రికి రావాలన్నా,ఆసుపత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం వేరే ప్రాంతాలకు వెళ్ళాలన్న నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించి చేతులు దులుపుకొకుండా సరిపడా సిబ్బందిని నియమించాలని, మందుల కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి వైద్యుల, సిబ్బంది కొరతను,తీర్చి అంబులెన్స్ సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్, టంగు శ్రీనివాస్, కటికల రంజిత్, నాగరాజు,రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం బదిలీ అయిన ట్రాన్స్ కో.. ఏ ఈ మహేష్...



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్ ) -** గత ఎనిమిది సంవత్సరాలుగా మండలంలోని ట్రాన్స్ కో శాఖ ఏఈ గా విధులు నిర్వహించి అన్నివేళలా మండల ప్రజలకు సేవలు అందించిన మండలవాసి జల్లిపల్లి మహేష్ ట్రాన్స్ కో శాఖలో ఇటీవల జరిగిన బదిలీలలో భద్రాచలం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మండలంలో ఉన్న రైతులకు ఏఈ మహేష్ చేసిన సేవలు రైతులు గుర్తు చేసుకున్నారు. రైతాంగానికి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా వ్యవసాయ రంగానికి సహాయ సహకారాలు అందించి రైతులను ఆదుకున్న ఏ ఈ మహేష్ భద్రాచలం బదిలీ పై వెళ్లడంతో రైతులు విచారం వ్యక్తం చేసారు. ఆయన తోటి ఉద్యోగులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ కింది స్థాయి ఉద్యోగులను సొంత కుటుంబ సభ్యులు లా చూసుకునే మహెూన్నతమైన హృదయం గల అధికారి అని గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో మండల ల ప్రజలకు సేవలు అందించిన నేపథ్యంలో ఏ ఈ మహేష్ కు సంబంధిత శాఖ ఉన్నత అధికారులు పలు అవార్డులు అందుకున్న సందరాబ్బన్ని గుర్తు చేసుకున్నారు. ఈ దిశలోనే భద్రాచలం బదిలీపై వెళుతున్న మహేష్ ను సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ట్రాన్స్ కో సబ్ ఇంజనీర్ వెంకట్,ఎల్ ఐ గంటా వెంకటేశ్వరరావు, సురేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు..

# ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌లో అక్రమాలు పాల్పడిన డిఈఓని తొలగించాలి

### టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటి



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్ ) -** ఉపాధ్యాయుల కౌన్సిలింగ్‌లో అక్రమాలు పాల్పడిన డిఈఓని తొలగించాలని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.కిషోర్‌సింగ్, నంది కృష్ణలు కలెక్టర్‌ని కోరారు. ఈ మేరకు గురువారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టిన అనంతరం వారు మాట్లాడారు. 2024 డిఎస్సి కౌన్సిలింగ్‌లో ఉద్దేశ పూర్వకంగా జిల్లా విద్యా శాఖాధికారి చేసిన అక్రమాలపై, వారి కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, కార్యాలయంలో పనిచేస్తున్న ఎపిఓ కిరణ్‌ని భాద్యతల నుండి తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యుపిఎస్ సీతాయి ఎస్ఎ సోషల్ పోస్టింగ్స్ రద్దు చేసి రీ-కౌన్సిలింగ్ నిర్వహించాలని, రెగ్యులర్ పోస్టుల్లో నియామకం అయిన ఎస్ఎ తెలుగు, హింది అభ్యర్థులకు వారికి కేటాయించిన పోస్టుల్లో కొనసాగించాలన్నారు. ఒక సంఘం ఒత్తిడికి లొంగి పోయి అక్రమాలకు పాల్పడుతున్న డిఈఓపై చర్యలు తీసుకోవాలని ములకలపల్లి మండలం ఎంపియుపిఎస్ సీతాయిగూడెం పాఠశాలను వేకెన్సీ లిస్ట్‌లో చూపడం జరగలేదు. కానీ పాఠశాల అలాట్మెంట్‌లో స్కూల్ అసిస్టెంట్ సోషల్‌ని నియామకం చేయడం జరిగిందన్నారు. ఈ అలాట్మెంట్ ఉద్దేశపూర్వకంగా చేయడం జరిగిందని ఆరోపించారు. పాల్వంచ మండలం జెపిహెచ్ఎస్ బొల్లోరి గూడెంలో 600 పైచిలుకు విద్యార్థులు ఉన్న పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ అవసరం ఉన్నదని తెలియజేసినా, ఆ పాఠశాలకు కేటాయించకుండా సీతాయిగూడెం పాఠశాలకు కేటాయించడం జరిగిందని, ఈ పోస్ట్ ను మరొక స్కూలుకు షిఫ్ట్ చేయాలని కోరారు. దమ్మపేట మొండివర్రె పాఠశాలలో 65 మంది పిల్లలు ఉన్నా ఆ పాఠశాలను వదిలి ఉద్దేశపూర్వకంగా ఈ పాఠశాలల్లో ఎస్‌జిటిని కేటాయించారు. జిల్లా యందు తెలుగు, హిందీ లాంగ్వేజ్ పండిట్ ఉపాధ్యాయులను నియమించు సందర్భంలో పినపాక మండల యుపిఎస్ చెగార్సాల, ఏడుళ్లబయ్యారం, దుమ్ముగూడెం మండలం జడ్పీహెచ్ఎస్ దుమ్ముగూడెం, అశ్వరావుపేట మండలం జెడ్‌పిహెచ్ఎస్ నారాయణపురం పాఠశాలల్లో ఖాళీలు లేకపోయినా ఆ పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించి మరల వేరే పాఠశాలలో కేటాయించడం కొరకు ఉపాధ్యాయులను ఆవేదనకు గురి చేశారన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో వేకెన్సీలిస్ట్‌లో లక్ష్మీదేవిపల్లి ఉర్దూ పాఠశాల యందు ఎస్‌జిటిని చూపెట్టి పిఎస్ కారుకొండ రామారావులో పోస్టింగ్ ఇచ్చినారని ఇది కూడా ఉద్దేశపూర్వకంగా చేశారని ఆరోపించారు. ఈ విషయాలలో అవకతవకలు ఉద్దేశపూర్వకంగా జరిగాయని, నిబంధనలను తుంగలో తొక్కి కొంతమందికి అనుకూలంగా వ్యవహరిస్తూ పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారిని విధుల నుండి తొలగించాలని కోరారు. ప్రతి విషయం కలెక్టర్‌కి చెప్పే చేస్తున్నామని బయట ప్రచారం చేస్తున్నారు. కనుక జిల్లా విద్యాశాఖ అధికారి, ఎపిఓలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# రోడ్డు మరమ్మతుల విషయంలో అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



**మణుగూరు సూర్య (మేజర్‌న్యూస్) -** మణుగూరు క్రాస్ రోడ్ నుండి జానంపేట వరకు మార్గ మధ్యలో అనేక చోట్ల రోడ్లు గుంతలు వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వరావు ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చారని మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫీరినాక్ నవీన్ తెలియజేశారు. ఈ సమస్య ఇప్పటిది కాదని, గత ప్రభుత్వపరిపాలన లోపాల వల్లనే రోడ్లపై సరియైన దృష్టి సాదించకపోవడంతో గుంటలు ఏర్పడ్డాయని, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారని తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే సారపాక ఐటిసి గెస్ట్ హౌస్‌లో సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదిక పైన మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారని ఆయన తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 18 అక్టోబర్ 2024

# నోటి దురుసు మానుకో నోరు అదుపులో పెట్టుకో ఓబిఆర్ ఎస్ మండల నాయకుడా!

## – మాదిగ జేఏసీ ఉపాధ్యక్షుడు.

**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్) –**

టిఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని మాదిగ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు రేపంగి వెంకటరమణ అన్నారు. మొండికుంటని మండల కేంద్రంగా ప్రకటించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ, ఐఎన్ పిఆర్ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా మంగళవారం మొండికుంటలో ఒక కుటుంబాన్ని పరామర్శించడానికి హాజరైన ఆయనకు అఖిల పక్ష నాయకులు కలసి వినతి పత్రం అందజేశారు. ఆ విషయంలో మంత్రి మండలంగా ప్రకటించాలఅంటే ఆలోచన చేయాలని చెప్పడంతో సోషల్ మీడియాలో తప్పుడుగా కొందరు వైరల్ చేయడంతో దాన్ని అనువుగా తీసుకొని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు మంత్రి చెయ్యాలి అంటే సాధ్యపడుతుంది కానీ, ఓ తిమింగలం అడ్డమొస్తుంది అని వ్యంగ్యంగా మాట్లాడడం సబబు కాదని, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు. అంతేకాకుండా నీవు నోరు అదుపులోకి పెట్టుకోకపోతే తగిన శాస్తి ప్రజలు ప్రజాప్రతినిధులు బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారు. గతంలో మండలాన్ని చేయాలని అఖిలపక్ష నాయకులతో మీటింగ్ నిర్వహించి, అధికారంలో ఉండి మూడు పదవులు, ఉన్న నీకు, మీ నాయకుడికి ఆనాడు సాధ్యం కాలేదు, రాజకీయ అహంకారంతోనే ప్రజలను, మోసం చేసిన నీవు ఈనాడు మండలాన్ని చేయాలని నీతులు చెప్పితే సరిపోదు అధికారంలో ఉన్నప్పుడు నీ అభివృద్ధి ఎక్కడ, మల్లెల మడుగు గ్రామపంచాయతీని, మండలాన్ని అభివృద్ధి శూన్యం. గతాన్ని గుర్తు చేసుకుంటూమాట్లాడడం నేర్చుకో, వాపును చూసుకుని బలుపు అనుకొని, పెట్రేగి పోయావు గతంలో అధికారంలో ఉన్నప్పుడు, సరస్వతి విగ్రహం, అంబేద్కర్ విగ్రహం, ముసుకులేసుకొని దాడులు చేపించడం, నీ నీచ సంస్కృతిని మండల ప్రజలు గమని ఎమ్మెల్యే ఓటమికి నువ్వు ప్రధాన కారణమని,



నీఅవినీతి, అక్రమాలు, తోనే సొంత పార్టీని బ్రస్టు పట్టించావు అన్న విషయం ప్రతి ఒక్కరికి, ప్రతి కార్యకర్తలకు వారి ఆత్మకు తెలుసు. ఇప్పటికైనానీ వంకర బుద్ధి మానుకోవాలని హెచ్చరిసు_్తన్నావ్. తిమింగలం అడ్డుకునే వ్యక్తి పేరు చెప్పే ధైర్యం లేని ఓ దద్దమ్మవునీవు. మా కంటే పెద్ద తిమింగలం అధికారంలో ఉన్నప్పుడు మండలాన్ని ఎందుకు ప్రకటించ లేకపోయారు, ఏం చేశారు. ఇప్పటికైనా నీకు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగంగా ఆ నాయకుని, పేరును ఉచ్చరించి ప్రకటించమని మేము అడుగుతున్నాం.ని ఆర్భాటం,ఆడంబరాలు, ప్రజలు నమ్మే పరిస్థితి లేదు, అవన్నీ మోసపూరితమని ప్రజలు గమనించే ఈ నియోజకవర్గంలో ఈ మండలంలో నీ,పంచాయతీలో కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన మెజార్టీ తోనే నీకు సరియైన బుద్ధి చెప్పినట్లుగా నువ్వు గ్రహించలేకపోతున్నావు.

# ప్రభుత్వ నిబంధనలను పాటించి మద్దతు ధర పొందండి... ఏ ఓ బాలజీ

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

సిసిఐ ద్వారా పత్తిని విక్ర యించే వారు తమ పత్తి పంట ను ప్రభుత్వం ప్రకటి ంచిన త్యామ శాతం నిబం ధనలను తప్పక పాటించి మద్దతు ధరను పొందాలని మండల వ్యవసాయాధికారి డి బాలాజీ తెలిపారు.మండలంలో పలుగ్రామలలో పర్యటించి పత్తి తీస్తున్న కూలీల వద్దకు వెళ్లి పత్తి నాణ్యతను పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులకు,రైతుకూలిలకు పలు సూచనలు చేస్తూ పత్తి తీసేటప్పుడు చెత్త,,చెదారం,ఆకులు రాకూండ చూసుకోవాలని నాన్యాత, పత్తిని మంచిగా ఆరబెట్టి త్యామా శాతం 8 నుంచి,12 లోపు ఉండే విధంగా చూసుకొని 8శాతం త్యామ ఉన్న పత్తిని(కాటన్ కార్పొరేషన్) జిల్లాలో ఏర్పాటు చేసిన 9 జిన్నింగ్ మిల్లులో సిసిఐ వారికి విక్రయించి ప్రభు త్వం ఇచ్చే క్వింటాకు రూ 7521/- ధర పొందాలని ఏ ఒ తెలిపారు. సీసీఐ కి పత్తి విక్రయించి ప్రతి రైతు పట్టపాస్ పుస్తకం ,ఆధార్ జిరాక్స్,ఫోన్ కి లింక్ ఉండి ఓటిపి ఆధార్ వస్తుందని తెలిపారు.



# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్య ధోరణి

**– ఖండించిన.. కాంగ్రెస్ నాయకుడు పర్వత నేని ప్రసాద్..**






**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –**

కొత్తగూడెం డిపో ఆర్టీసీ డిపోకు చెందిన కొత్తగూడెం నుండి అశ్వరావు పేటకు వచ్చే బస్సు డ్రైవర్ ప్రయాణి కులు పాలిట నిర్లక్ష్యం వహిస్తూ ప్రయా ణికులను ఇబ్బందులు గురి చేస్తున్న ధోరణిని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పర్వతనేని ప్రసాద్ గురు వారం ఒక ప్రకటనలో ఖండించారు ఈ సందర్భంగా ప్రకటనలో ఆయన తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో ప్రయాణించే దిశలో ప్రయాణికుల కోసం ఎన్నో సౌకర్యాలను ఏర్పాటు చేశారని ఈ క్రమంలోనే ప్రయాణికులను ఇబ్బందులు గురిచేస్తున్న ఆర్టీసీ డ్రైవర్ ను తొలగించాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు రెండు రోజుల క్రితం మండల కేంద్రంలోని వైయస్సార్ విగ్రహం వద్ద ప్రయాణికులు బస్సును ఆపితే ఆపకుండా వెళ్లి ఎందుకు ఆపలేదని ప్రశ్నించిన ప్రయాణికులపై దురుసుగా ప్రవర్తించిన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుంటే సంబంధిత సిబ్బంది ఇలా ప్రవర్తించడాన్ని ఆయన తప్పు పట్టారు ప్రయాణికులతో స్నేహపూర్వకంగా మెలిగి ప్రయాణికులతో మర్యాదపూర్వకంగా ఉండాలన్నారు.

## హైదరాబాదులో మహిళపై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ

# ఖమ్మం జడ్పీ సెంటర్ దగ్గర సఖిమహిళా మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన ర్యాలీ

## –నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ




**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం జెడ్పీ సెంటర్లో సఖి జాతీయా మహిళా మండలి ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన తెలియజేశారు . హైదరాబాదులో గచ్చిబౌలి ప్రాంతంలో ఒక యువతి ఉద్యోగం చేసుకొని ఇంటికి వెళ్లడానికిఎదురు చూస్తుండగా నెంబర్ ప్లేట్ లేని ఆటోలో ఇద్దరు యువకులు ఆ మహిళను ఎక్కించుకొని అత్యాచారాన్ని చేయడాన్ని సఖి జాతీయా మహిళా మండలి నేషనల్ ఫౌండర్ చైర్మన్ నరాల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు . ఒక మహిళకు అర్ధరాత్రి స్వతంత్రం వచ్చినట్లుగా లేదు అనిపిస్తుంది . ఎందుకంటే మహిళలను బానిసలుగా చూస్తున్న తరం పోవాలి . కఠినమైన చట్టాలను పార్లమెంట్లో తీసుకొస్తే కానీ మహిళలపై అత్యాచారాలు మానభంగాలు ఆగవు ఇతర దేశాలలో మహిళలపై అత్యాచారాలు జరిగితే మానభంగాలు జరిగితే పబ్లిక్ లో నడిరోడ్డుపై ఏవిధంగా ఉరితీస్తారో ఆ విధమైనటువంటి చట్టాలను భారతదేశంలో తీసుకొని రావాలని సఖి జాతి మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ అన్నారు . భారతదేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కూడా మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి . మహిళపై అవమానాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలను మానభంగం చేసి ముక్క ముక్కలుగా నరికి సంచులలో కట్టివేస్తున్నటువంటి సందర్భాలు ఎన్నో చూసాం . కాబట్టి మహిళలపై అత్యాచారాలు చేస్తే వెంటనే ఎన్కౌంటర్ చేయాలి . లేదా ఉరి తీయాలి అని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో పాటీ నాగమణి , సిహెచ్ నాగమణి , దండమూడి గిరిజ , అనికా గౌరీ , రాయల సంధ్య , దామా స్వరూప , ఊటుకూరు సింధు , కేశవపట్నం రాజ్యలక్ష్మి , మహేశ్వరపు మాధవి , వేముల సీతక్క , కల్వకుంట్ల శాంతి , గెల్లా కృష్ణవేణి , దిరిషాల ఉమా , గంగుల శ్రీదేవి , యలమ కంటి అనసూయ , బల్లెం , స్వరూప , రణబోతుల ఉమా , ఎస్ నాగమణి , అబ్బూరి సింధు , పత్రి అనసూయ , చింతల సుజాత , దుగ్గిరాల కోటేశ్వరి , ఇటికాల లత , కె. కమల , ఇనగాల పద్మావతి తదితరులు పాల్గొన్నారు .